Issued on 19-6-'59



Volume. XXII

No. 5

19th December, 1958.
(Friday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House ...	328-324
Messages from the Council	
The Andhra Pradesh Khadi and Village Industries Board, Bill 1958 ...	324
The land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 ...	324
Adjournment motion re:	
Death of Sattayya, a resident of Aregudem Ramannapet taluq, Nalgonda district in the Police custody at Chittala on 11-12-58 —Disallowed ...	325-357
Calling attention to matters of urgent public importance re: collection of land revenue including the amount suspended in Venukonda taluq ...	327-328
Non-registering of Port Kalasis Union ...	328-329
Date of election of Panchayats in Andhra area ...	329
Business of the House ...	329-330
Papers laid on the Table of the House	
Notifications issued under section 11(1) of the Madras Motor Vehicles Taxation Act, 1931 ...	330-331
Non-official resolutions re:	
Official language of the state—Withdrawn ...	331-354
Regulating the system of private money-lending by unlicensed people ...	354-360
Half an hour Discussion on Government Press ...	360-362

NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member [illegible] received in time.

Printed by Andhra Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Twenty third day of the Eighth session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 19th December, 1958

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

శ్రీ బసవ మానయ్య (ఆందోల్): అధ్యక్షా ! మా కిచ్చన్నపల్లిగ్రామములో శ్రీ లక్ష్మివెంకటేశ్వర దేవాలయమునకు సంబంధించిన 350 ఎకరములు ప్రభుత్వము తీసుకున్నది. ఆ ఆలయము మా గ్రామస్థులకు దక్షిణ తిరుపతి వంటిది. అందుచేత 74 rule క్రింద తమకు పంపుకున్నానుగాని ఇంతవరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ తగాదా చాలారోజులనుంచి వస్తున్నదే. అందుచేత యిది మామూలుగా పరిష్కారము కావలసిందే. ఇందులో తొందర ఏమీలేదు. అందుచేత నేను allow చేశానో లేదో నాకు జ్ఞాపకములేదు. ఒకవేళ allow చేసిఉంటే మంత్రిగారికి notice ఇచ్చివుంటాను.

శ్రీ బసవ మానయ్య : ప్రభుత్వము స్వామివారి భూమి తీసుకున్నందుకు అర్చనలు, పూజలు ఆగిపోయినవి. ప్రజలలో చాలాతీవ్రమైన ఆందోళన కలుగుచున్నది. షుమారు 500 సంవత్సరములనుంచి ఆదేవాలయానికి ఆభూములు వున్నవి. ఒక లక్షరూపాయలు ఖరీదుచేసే గుండముకూడ ఆదేవాలయము పేరిటవున్నది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం - రిజర్వుడు): అధ్యక్షా, సభలో యిప్పుడు వున్న mikes చాలవు. బెంచీకి రెండు mikes వంతున ఏర్పాటు చేయిస్తామని ఇదివరకు తమరు చెప్పినారు. కాని యింతవరకు ఆ ఏర్పాటు చేయలేదు. మదరాసునుంచికూడా సాంప్రదాయముగా కలములు, పెన్సిళ్లు యిస్తున్నారు. ఇక్కడ రోజుకొక pen పోతున్నది. బడ్జెటు session నాటి కయినా దయచేసి యీ పెన్సిళ్లు, కలాలు సప్లైచేసి శాసనసభ్యుల యొక్క గౌరవాన్ని కాపాడుతారని వినయపూర్వకముగా ప్రార్థిస్తూవున్నాను.

మిస్టర్ స్పీకర్: సభ్యులకు కావలసిన సౌకర్యములు గురించి నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినాను. M. L. A. హాస్టలులోకూడ మంచాలు బాగులేవని, నల్లులున్నాయని కొందరు complaint చేసినారు. ముఖ్యమంత్రి గారు మెంబర్లకు కావలసిన సదుపాయాలు చూడడానికి ఒకకమిటి వేస్తా నన్నారు. ఇక mikes ఏర్పాటు చేయడము గురించి ఒక sub-committee కు ఇచ్చినాము. Mikes లో చాలా లోపాలున్నవి. పెన్సిళ్లు, సిరా supply చేయించడానికి ప్రయత్నము చేస్తాము. ఈ విషయములో ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధవహిస్తున్నారు. నేనుకూడ శ్రద్ధవహిస్తాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): అధ్యక్షా, పెన్నులు పోతూ వున్నాయని చెప్పుతున్నారు. Assembly members ఇటు అటు పోతూ వుంటారు. మరచిపోతారు. పోవడము న్యాయముకాదు. ఆ విషయము మీరు దర్యాప్తుచేయిస్తారా ? నా పెన్నుకూడ యిదివరకు పోయింది.

మిస్టర్ స్పీకర్: అసెంబ్లీ మెంబర్లుతప్ప ఎవ్వరూ రారు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా: అసెంబ్లీ మెంబర్స్ కాదు. ఇక్కడ చాలా మంది.... .... (Interruption)

మిస్టర్ స్పీకర్: ఇక్కడికి ఎవ్వరు రాలేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా, వారు బయట పారవేసు కొని ఇక్కడనే పారవేసుకున్నట్లు అంటున్నారు. ఎందుకంటే శాసనసభలో కలాలు పోతూవున్నాయి అనేది చాలా serious charge క్రింద నేను తీసు కుంటున్నాను.

Smt. C. Ammanna Raja: Against whom ?

Sri P. Sundariah: Against the House, against the members, and against all, from the hon. Speaker down to the staff.

Mr. Speaker: Yes.

శ్రీ పి. సుందరయ్య : అందుచేత ఇటువంటి Charges level చేసేటప్పుడు కొంచెము జాగ్రత్తగా మన శాసనసభయొక్క మర్యాద దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : శాసనసభ మెంబర్సువిషయము కాదండి. ఇక్కడే పెట్టిపోతూవుంటాము. బయట పారవేసుకొని యిక్కడ పోతున్నదని చెప్పేవారెవరు? మా మర్యాదకూడ కాపాడాలని కోరుచున్నాను.

శ్రీ పి. సుందరయ్య : గున్నయ్యగారు చెప్పారు, రోజుకొక పెన్ను పోతోందని. పోయింది నిజమేనా?

మిస్టర్ స్పీకర్ : పోతూవుందని కాదు. Supply చేయమంటున్నారు.

శ్రీ పి. సుందరయ్య : పోతూవున్నదని చెప్పారు. Record లో వుంది.

మిస్టర్ స్పీకర్ : గున్నయ్యగారు ఏమి చెప్పారు?

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, పోతున్నవనికాదు. పైన ఎవరికయినా సంతకములు చేయడానికియిస్తే పెన్నులు పోతూవున్నవి. కాబట్టి సాంప్రదాయము ప్రకారముగా యిక్కడ పెన్సిళ్ళు కలాలు కావాలని, మాహక్కులు కాపాడాలని కోరినాను. అంతేగాని సుందరయ్యగారుచెప్పినట్లు ఇక్కడనే దొంగతనము జరుగుతున్నదని నేను చెప్పలేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇక్కడే పోతూవుందని మీ complaint కాదు. ఎక్కడయినా బయటపోతుంది. సమయానికి లేకపోతుంది. అందుచేత యిక్కడ పెన్సిళ్ళు కలాలు పెట్టించమని అడుగుతున్నారు.

శ్రీ యన్. కె. లింగగం (నందికొట్కూరు-రిజర్వుడు) : ఇక్కడ పెన్నులు పోవడముకాదు—వ్రాసేటప్పుడు చెడిపోతూవున్నవనే ఉద్దేశముతో చెప్పారు. అందరికలాలు ములుకలు చెడిపోతువున్నవి. పెన్సిళ్ళువుంటే బాగా వుంటుందని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : కాబట్టి పోతూవున్నాయనికాదు. రికార్డులో పోతున్నాయని కాదని చెప్పండి. అమ్మన్నరాజాగారు ఒక్కరే చెప్పినారు. **But her case is not worth considering here.** మీరు జాగ్రత్తగావుండవలసిందేతప్ప ఇక్కడ పోయిందని అనకూడదు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : మెంబర్సుమీద నేను...

మిస్టర్ స్పీకర్ : పోతేపోతుంది. అది మీయొక్క carelessness వల్ల జరుగుతుంది. దానికి ఎవ్వరూ జవాబుదారీకాదు. ఇటువంటి complaints,

members మీద staff మీద అందరిమీద reflect చేస్తాయి. Therefore I agree with the Leader of the Opposition that you should not make any suchcomplaint.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్): బెంచి మీద పెడితే క్రిందకు పడిపోతూవున్నారేమో ?

మిస్టర్ స్పీకర్ : అదంతా చెప్పనవసరములేదు.

MESSAGES FROM THE COUNCIL

Mr. Speaker: I have received the following messages from the Chairman, Legislative Council:

The Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958 (as passed and agreed to by the Council)

"In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958 (L. A. Bill No. 45 of 1958) as passed and agreed to by the Council on the 18th December, 1958, without any amendment and signed by me."

The Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 (as passed and agreed to by the Council)

"In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 (L. A. Bill No. 47 of 1958) as passed and agreed to by the Council on the 18th December, 1958 without any amendment and signed by me".

ADJOURNMENT MOTION

Re : Death of Sattayya a resident of Aregudem, Ramannapet taluq, Nalgonda district, in the Police custody at Chittala on 11-12-'58

Mr. Speaker : Now, there is an adjournment motion, given notice of by Sri K. Ramachandra Reddy and Sri B. Dharmabhiksham—

"This House stands adjourned to discuss the following definite matter of urgent public importance.

"Sri Cholleti Sattayya s/o Buchaiah, resident of Aregudem, hamlet of Pedakaparti, Ramannapet Taluk, Nalgonda District, goldsmith by profession, aged about 25 years, was residing in Hyderabad at Balgampet with his brother and carrying on his profession here itself.

"On 10-12-1958 the Sub-Inspector of Malkapuram Police Station of Ramannapet Taluk, Nalgonda District arrested him at his residence in Balgampet, Hyderabad, along two others namely, Chandraiah and Ramachandraiah who are residing at Erragadda, Hyderabad, on mere suspicion of having melted some stolen gold brought to him by some who bought it and took them first to Malkapuram Police Station by 10th Night 58, and then to Chittala Police Station, by 11-12-1958 morning by about 11 A. M.

అంతవరకు మనకు సంబంధంలేదు. అనుమానంమీద పట్టుకొంటారు. కేసు వుంటుంది. తరువాత వున్న portion మీ ఎదుట వున్న serious matter.

"By evening of 11-12-1958 Sattayya died in the Police custody at Chittala due to torture by Police."

Mr. Ramchandra Reddy, may say something?

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ) : మీరు allow చేశారా ?

మిస్టర్ స్పీకర్ : Allow చేయటానికి చేయకపోవటానికి ముందు నేను వినాలి.

శ్రీ టి. రామచంద్రారెడ్డి (పుట్లూరు): చొల్లేటి సత్తయ్య 10 వ తేదీని అరెస్టు అయ్యాడు. ఆయనతోపాటు చంద్రయ్య, రామచంద్రయ్యకూడా వున్నారు. సత్తయ్య 11 న చిట్యాల స్టేషన్‌లో చంపబడ్డాడు. ఆ శవాన్ని వారి అన్నకు అప్పచెప్పలేదు. 11 న చనిపోతే 12 స్టేషనులోనేవుంచి 13 నాడు సివిల్ సర్జన్ S. P. వచ్చి పోస్టుమార్టమ్‌చేసి పాతివేసేముందు ఆ గ్రామంలోనే

వుంటున్న లక్ష్మీనారాయణ పాపయ్యా అనే బంధువులను పిలిచారు. వారు శవంపై దెబ్బలుచూచి అవి ఏమిటని అడిగారు. అయినా దానికి సమాధానం చెప్పక మీరు బంధువులే కనుక అన్నకు వప్పచెప్పవలసిన అవసరంలేదని శవాన్ని వారికి అప్పచెప్పినట్లు వ్రాయించుకొని పూడ్చివేశారు. మిగిలిన యిద్దరూ యింకా కష్టడీలోనే వున్నారు. ఏదో జబ్బుచేసి గుండెపోటుతో చనిపోయాడని వారి దగ్గర సాక్ష్యం తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మెజిస్ట్రేటుముందు పెట్టివుంటారుకదా!

శ్రీ టి. రామచంద్రారెడ్డి : భువనగిరి మెజిస్ట్రేటువద్దకు తెచ్చి తరువాత కష్టడీలోవుంచి చంపటం...

మిస్టర్ స్పీకర్ : చంపటం అనేదే ప్రశ్నగాని అనుమానముతో పట్టుకు వెళ్ళవచ్చు. పట్టుకువెళ్ళిన 24 గంటలలోగా మెజిస్ట్రేటుముందు పెట్టాలి. అలా జరిగిందా అని ?

శ్రీ టి. రామచంద్రారెడ్డి : అలా జరుగలేదు.

మిస్టర్ స్పీకర్ : మేజిస్ట్రేటుముందు వుంచారా లేదా ? చావటం ఏమిటి ? ఈ రెండింటిగూర్చి ఎంక్వైరీ చేశారా ? ఏ స్థితిలోవుంది ? అవి ఇప్పటి ప్రశ్నలు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి : మిగిలిన ఇద్దరు యింకా కష్టడీలో వున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇన్నిరోజులూ కష్టడీలో వుంచుకొన్నారా ? లేక Law ప్రకారం 24 గంటలలోపున మేజిస్ట్రేటుముందు వుంచారా అనేది ప్రశ్న.

శ్రీ టి. రామచంద్రారెడ్డి ; దానికి బాధ్యులైన అధికారులను వెంటనే suspend చేసి, విచారించి చట్టబద్ధమైన శిక్ష ఇప్పించాలి. ఇది చాలా ముఖ్యమైన విషయముగాన దీనిపై చర్చకు మీరు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు చెప్పిన తరువాత ఆలోచిస్తాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అరెస్టు చేయటం, తీసుకుపోవటం కరెక్టు. మాకు వచ్చిన రిపోర్టులో చిట్యాలలో చెస్టుపైన్ వచ్చి చనిపోయాడని వుంది. కాని ఇంకా special గా ఎంక్వయిరీ చేయవలసిందిగా సబ్ డివిజనల్ మేజస్ట్రేటును కోరాము. ఎంక్వయిరీ జరుగుతోంది. ఇప్పుడు పోలీసు రిపోర్టు వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : పోలీసు రిపోర్టు ఏమని వచ్చింది?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : Heart attack వచ్చింది. Chest Pain వచ్చిందని దారిలో complaint చేశాడు. ఇంకా పోలీసుస్టేషనుకు చేరకముందే దారిలోనే చనిపోయాడు. దానిగురించి సబ్ డివిజనల్ మేజస్ట్రేటుకు ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరాము వారు ఎంక్వయిరీచేసి further details పంపినతరువాత ప్రభుత్వము ఏ నిర్ణయం తీసుకోటానికైనా వీలుంటుంది.

మిస్టర్ స్పీకర్ : Enquiry అయ్యేవరకు మనం ఏమిచేయటానికి వీలు లేదుగనుక adjournment motion disallow చేస్తున్నాను.

The Sub-Divisonal Magistrate is a responsible officer. Government is not neglecting the matter and has ordered an enquiry.

Now, there is a motion by Sri B. V. Sivaiah calling attention of the hon. Revenue Minister to a matter of urgent public importance.

Calling attention to matters of urgent public importance Re: Collection of Land Revenue including the amount suspended in Vinukonda Taluq.

శ్రీ బి. వి. శివయ్య (మార్టూరు) : గత ఫసలీలో గుంటూరు జిల్లాలో నరసరావుపేట తాలూకాలోని కొన్ని భాగాలలో వర్షాలు పడకపోవటంచేత విత్తనాల ఖర్చుకూడా గిట్టక పంటలు విపరీతంగా నష్టపడినవి. ఆప్రాంతాలలో శిస్తులు suspend చేసి రిపోర్టులు పంపమని ప్రభుత్వం కోరింది. కాని ఇంతవరకు రెమిషన్ ఇవ్వలేదు. డిసెంబరు అయిపోతున్నది. జనవరిలో శిస్తులు మొదలు పెట్టాలనే ఉద్దేశంతో క్రిందటి సంవత్సరపు రెవిన్యూ డిమాండులు తయారు చేయమని instructions ఇస్తున్నారు. Intensive Ajmaishi Report తెప్పించిన తరువాత పంటలు పోయిన కారణాలను తెలుసుకొని ప్రభుత్వ అధికారులు ఇచ్చిన రిపోర్టులనుబట్టి వెంటనే remision orders పంపాలని కోరుతున్నాను.

The Minister for Revenue (Sri K. Venkata Rao) : In G. O. Miscellaneous No. 206 dated 3-2-1958 the Government have directed that the collection of land revenue and loans, both arrears and current, relating to 1367 F. be postponed for a period of one year in Vinukonda Taluk and affected villages in Narasaraopet Taluk; Guntur District, due to the prevalence of

drought conditions last year in those areas. Government have since issued orders in G.O.No.2236 Revenue dated 10-12-1958 granting half the remmission of assesment on the dry lands in the following areas of Guntur District affected by drought conditions last year:

> All the villages in Komallapadu Firka, Narasaraopet Taluk and 5 villages in Vinukonda Taluk, viz. Kondramutla, Kotcharla, Kanmarpudi, Kottalur and Pothur villages.

In the above villages the out-turn of crop has been reported to be four annas and less.

Non-registering of Port Kalasis Union.

Mr. Speaker: There is another motion given notice of by Sri Eeti Nagaih regarding the Port Kalasis Union. He is not here. If the Minister for Labour & Local Administration likes to say something, he can do so.

The Minister for Local Administration and Labour (Sri D. Sanjivayya): In December 1951 a Trade Union under the name and style of Port Kalasis' Union was registered under the Trade Unions Act, 1926 with Registration No. 122. The said Union had not submitted returns to the Registrar of Trade Unions as required under Section 28 of the said Act for the years 1955-56, and 1956-57. A show-cause notice was, therefore issued by the Registrar but the President of the Union had expressed his inability to send the return. The Registrar thereupon cancelled the certificate of registration.

In September 1958, a fresh application has been received by the Registrar altogether from a different set fo individuals with a new set of office-bearers for registration under the same name, namely, the Port Kalasis Union. In the meanwhile, the President of the old Union raised an objection for registering the new union under the same name on the ground that the old union was still functioning and representing its members in various capacities. As there is scope for some confusion to crop up in future and also as the public or the members of either of the unions are likely to be misled if the Union is registered under the very name and style,

the Registrar of Trade Unions is of the view that it is not desirable to register the Union under the same name. Though the Registrar has powers under Section 7 of the Indian Trade Unions' Act, to ask the office-bearers of the Union seeking registration to change the name and refuse to register until such alteration has been made, the desirability or otherwise of resorting such a course is being examined. In view of the special circumstances, i.e. legal and other complications which are under examination, and also in view of the fact that the appropriate authorities are taking all necessary steps to avoid them to facilitate registration, the question of failure of registration does not arise.

Date of election of Panchayats in Andhra area.

శ్రీ బి. వి. శివయ్య : గుంటూరుజిల్లాలోని కొన్ని పంచాయితీల యొక్క పదవీకాలం డిశంబరుతో అయిపోతుంది. కాని ఇంతవరకు అక్కడ స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయటంగాని, వాటికి ఎన్నికలు జరిపించటంగాని జరగలేదు. గతంలో, అప్పుడున్న లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారు కొన్ని పంచాయితీ సమావేశాలలో "పంచాయితీల యొక్క కాలపరిమితిని మూడు సంవత్సరాల నుండి 5 సంవత్సరాలకు పొడిగిస్తామని" చెప్పటం జరిగింది. కాబట్టి ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి పంచాయితీల టరమ్ అయిపోతున్నది కావున, అక్కడ ఎన్నికలు జరిపిస్తారా లేక, ఇప్పుడున్నటువంటి పదవీకాలాన్ని ఇంకో రెండు సంవత్సరాలు పొడిగించి, వాటి కాలపరిమితి ఐదు సంవత్సరాలు చేస్తారా ? ఆ విషయాన్ని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, మాకు వచ్చిన సమాచారాన్ని బట్టి, ఏప్రియల్, 59 మొదలుకొని, జులై 59 వరకు ప్రస్తుతం ఉన్న పంచాయితీబోర్డుల యొక్క కాలపరిమితి ఉంటుంది. ఏప్రియల్-జులై నెలలమధ్య వాటికి ఎలక్షన్స్ పెట్టాలా, లేక, ఆపంచాయితీల యొక్క కాలపరిమితిని ఇంకో రెండు సంవత్సరాలు పొడిగించాలా, అన్న సమస్యను ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించి, శ్రద్ధగా పరిశీలించి, వాటికి ఎలక్షన్స్ పెట్టడం న్యాయమని భావించింది. వాటికి ఎలక్షన్స్ పెట్టాలని నిర్ణయం చేసింది.

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : రేపు ప్రత్యేకంగా ఇంకో 70 ప్రశ్నలు తీసుకోవటం జరుగుతుంది. ఇంకా ఆన్సర్స్ వచ్చిన క్వశ్చన్స్ 39 ఉన్నవి. వాటి ఆన్సర్స్ రేపటి రోజున యీ హౌస్ యొక్క టేబుల్ మీద పెట్టబడి, వాటిని ప్రొసీడింగ్స్‌లో ప్రింటు చేయమంటారా ? వాటిని పబ్లిష్ చేయమంటారా ?

శ్రీ పి. సుందరయ్య : వాటిని పబ్లిష్ చేసేయండి. తరువాత, ఇంకా ఆన్సర్స్ రావలసిన క్వశ్చన్స్ ఎన్ని ఉన్నాయి?

మిస్టర్ స్పీకర్ : ఇంకా ఆన్సర్స్ రావలసినవి 697 ప్రశ్నలు ఉన్నవి. వీటికి ఆన్సర్స్ మన రూల్సు ప్రకారం 28 రోజులలో రావలసిఉన్నది. మన రూల్సు ఇంకా ఆఫీసర్స్‌కు అలవాటు కాలేదు. కాబట్టి మంత్రులు యీ 28 రోజులలో ఆన్సర్స్ వచ్చేటట్లు చూడగలరని ఆశిస్తున్నాను. రేపు 70 క్వశ్చన్స్ తీసుకోవటం జరుగుతుంది. మిగిలిన 39 క్వశ్చన్స్‌కు వచ్చిన జవాబులు ప్రెస్‌కు రిలీజ్ చేస్తాము

శ్రీ పి. సుందరయ్య అధ్యక్షా, మనం క్వశ్చన్ ఆన్సర్స్‌కు ఇంకో అరగంట కాలాన్ని ఎక్కువ తీసుకోవటం జరుగుతున్నది. గౌరవసభ్యులు పంపించే ప్రశ్నలు చాలా ఉంటున్నవి. కాబట్టి ఒకేరోజున ప్రతిసభ్యుడు మూడు ప్రశ్నలకంటె ఎక్కువ వేయకూడదని మన రూల్సులో పెట్టాము. కాని యీనాడు ఒక్కొక్క మెంబరు 10 క్వశ్చన్స్ కూడ వేయటం జరుగుతున్నది. మెంబర్సు ఎన్నిప్రశ్నలు పంపినప్పటికీ, యీహౌస్‌లో ఒక రోజుకు ఒక్కొక్క సభ్యుడు మూడు ప్రశ్నలు మాత్రమే వేసేటట్లు చూడాలి. అంతకన్నా ఎక్కువ ఉన్న ప్రశ్నలను అన్‌స్టార్డ్ క్వశ్చన్స్‌గా తీసుకొని, వాటి ఆన్సర్స్ ప్రింట్ చేయాలి. అట్లా చేయకపోతే, మెంబర్సు అడగదలచుకొన్న ప్రశ్నలు అసలు యీ హౌస్ ముందుకు (యీ శాసనసభా వేదిక ముందుకు) రావు. కనుక మన రూల్సులో ఉన్న ప్రకారం ఒక్కొక్క మెంబరు మూడుప్రశ్నలు మాత్రమే అడిగే పద్ధతిని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మనం రూల్సు ప్రకారం పోవటానికి ప్రయత్నము చేద్దాము.

PAPERS LAID ON THE TABLE

Notifications issued under section II (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931

The Chief Mtnister (Sri N. Sanjiva Reddy : I lay on the Table under sub-section (2) of Section 11 of the Madras Motor Vehicles Taxation Act, 1931 (Madras Act III of 1931) a copy each of the eight notifications issued under Section 11 (1) of the Madras Motor Vehicles Taxation Act, 1931 published at pages 945, 928, 1515, 632 and 1070 in Part—I ot the Andhra Pradesh Gazettes dated 30-5-1957, 24-10-1957 26-12-1957 13-3-1958 and 1-5-1958.

Mr. Speaker. Paper laid on the Table of the House.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, మంత్రిగారు అన్నీకలిపి ఒకేసారి యీ టేబుల్ మీద పెట్టటం జరుగుతున్నది. ఇప్పుడు టేబుల్ మీద పెట్టేవాటిలో సంవత్సరం క్రిందటివికూడ ఉన్నవి. ఇదివరకు ముఖ్యమంత్రి గారిని అడిగితే "ఇకముందు ఆవిధంగా తీసుకురావటం జరగదు" అని చెప్పారు. సంవత్సరం, సంవత్సరంన్నర అయినతర్వాత, వాటిని ఇప్పుడు యీ హౌస్ యొక్క టేబుల్ మీద పెట్టటంవల్ల లాభం ఏమిటో నాకు తెలియటం లేదు. వాటిని తగిన టైమ్‌లో యీ హవుస్ యొక్క టేబుల్ మీద పెట్టేందుకు ప్రయత్నం చేస్తారా ?

Mr. Speaker: I bring it to the notice of the Chief Minister.

NON OFFICIAL RESOLUTIONS

Official Language of the State

శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి) : అధ్యక్షా, తెలుగులోనే పరిపాలన జరగాలనే ప్రజల కోరికను ప్రభుత్వం ఇంకా తీర్చకపోవటం చాలా విచారకరము. ఎంతోకాలంనుండి, ఎన్నో రకాలుగా, తెలుగుభాషను పరిపాలనా భాషగా ప్రవేశపెట్టాలని ఆందోళన చేయటం జరుగుతున్నది. తెలుగుభాషలో ప్రభుత్వ పరిపాలన జరుగుటకు ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు శ్రద్ధతీసుకోవటం లేదో నాకు బోధపడటంలేదు. అయితే, లినోటైపు మనోటైపులాంటి అభ్యంతరాలు, లిపి సంస్కరణలాంటి అవసరాలు ఉండటంవల్లనే యీ ఆలస్యం జరుగుతున్నది అని మనం అనుకోటానికి అవకాశం ఉన్నది. అయితే వారికి ప్రభుత్వం ఎందుకు తీవ్రంగా కృషిచేయకూడదు ? తెలుగుటైపు, తెలుగు సంక్షిప్త లిపి గురించి ఒక కమిటీని వేసి, ఆ కమిటీ రిపోర్టు తెప్పించారు. ప్రభుత్వం ఆ రిపోర్టుపై ఏమి చర్య తీసుకుందో, ఇంతవరకు ప్రకటించలేదు. ప్రభుత్వం ఆ రిపోర్టుపై తగిన చర్య తీసుకొన్నట్లుగా కూడా కనుపించటంలేదు. ఇంగ్లీషు టైపువలె, తెలుగులిపిని సంస్కరించి తెలుగుటైపును 48 అక్షరాలతో సర్దుబాటు చేయటానికి అవకాశం ఉన్నదనేది చాలామంది శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్న విషయము. ఆ విధంగా సంస్కరించి, సర్దుబాటుచేసి కొందరు టైపురైటర్స్ తయారుచేసినట్లు తెలుస్తున్నది. తెలుగులో అచ్చు అక్షరాలకు, గుణితంగా ఉపయోగించే గుర్తులే వాడటం; వత్తులకు ప్రత్యేక అక్షరంలేకుండా ఏవో గుర్తులు ఇవ్వడం; చేసినట్లయితే, తెలుగు అక్షరాలలో సగానికి సగం తగ్గుతాయనేది స్పష్టము. దానికి పెద్ద ప్రయత్నం అక్కరలేదు. ప్రజలు గాని

అధికారులు గాని నూతనంగా వాటిని గుర్తించవలసిన అవసరం ఉండదు. దాని వలన లిపి సంస్కరణకూడ చాలా తేలికగా సాధించవచ్చును.

కాబట్టి ఇప్పటిరూపాన్ని మార్చకుండా కూడా లిపి సంస్కరణను చాలా తేలికగా సాధించవచ్చు. లిపి సంస్కరణ పూర్తిఅయినచో టైపులోపని చాలా తేలిక అవుతుంది. ప్రధానమైన లిపిసంస్కరణకు ప్రభుత్వం ఒకకమిటీని నియమించినందుకు అభినందిస్తున్నాను. ఆ report ను త్వరలో తెప్పించాలని కోరుతున్నాను. టైపు విషయంలోకూడా ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం అవసరం.

తెలుగుభాష ప్రపంచంలో 14 వది. దీనికన్నా చిన్నభాషలు వందకు మించి ఉన్నాయి. ఆసియాఖండంలో ఇది ఏడవభాష; భారతదేశంలో రెండవది. ఇంతటి ప్రాముఖ్యంగల భాషను, పరిపాలనాభాషగాను, బోధనా, భాషగాను మార్చకుండా, ఈ ఉపేక్ష వహించడం చాలా విచారకరమని, చాలా ఆందోళనకరమని మనవిచేస్తున్నాను. తెలుగులో పరిపాలనను సాగించినచో ప్రజలకు ఎంత సన్నిహితం కాగలమో, అధికారపాలనలో బాధ్యతలను తీసుకోవడం ఎంతసులభతరమో మరీమరీ వివరించవలసిన అవసరంలేదు. పరిపాలనా భాషగా దానిని ఉంచడానికి తీవ్రకృషి చేయవలసి ఉన్నది. పైగా తెలుగులో కొన్నిపుస్తకాలు లేనిమాట వాస్తవం. పరిపాలనను సులభంచేయడానికి కాని; ఇతరవిధాల నైపుణ్యాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికికాని ఒక కమిటీనివేసి, యితరభాషలలోఉన్న ప్రధానమైన పుస్తకాలలోని విజ్ఞానానికి సంబంధించిన అంశాలను తెలుగులోకి ఎందుకు తీసుకోకూడదు? అధ్యక్షా ! ప్రభుత్వం కొంత ఉపేక్షగా ఉన్నా, తమరుమాత్రం తెలుగును శాసనసభా భాషగా మార్చడానికి చేస్తున్నకృషిని అభినందించకతప్పదు. మీరు చేస్తున్న చురుకైన ప్రయత్నాలు ముందు ముందు పరిపాలనా భాషగాకూడా ఉపయోగపడడానికి చాలా ఉపకరిస్తుందని సూచిస్తున్నాను. ప్రభుత్వంకూడా ఆలాంటి చొరవ, సాహసం, చురుకుతనం కనపరిస్తే, తెలుగు త్వరగా అధికార భాషగా మారడానికి అవకాశం ఉంటుంది. ప్రజలు వేరేభాషలో అవగాహన చేసుకోవడం ఎంతకష్టమో, అది మాతృభాషేఅయినప్పుడు ఎంత సులభమో వేరే చెప్పనవసరంలేదు. కాన ఇప్పుడు మనం ప్రతివిషయంలోనూ ఇతర భాషలు చదివి, వాటిలో పాండిత్యం సంపాదించి, ఆ పాండిత్యంద్వారా మన శక్తిని పెంచుకోవలసిన గుస్థితిలో ఉన్నాము. ఏమైనా ఆటంకాలు— భావాలను, లిపి మార్పుదలలను— ఉంటే వాటిని తొలగించి, మనభాషలో మంచి సంస్కరణలు చేసుకోవచ్చు. ఈలాంటి కృషిఅంతా త్వరగా సాగుతుందని ఆశిస్తున్నాను. తెలుగును పరిపాలన భాషగా చేయడంలో ఇంకా ఆలస్యం చేస్తే మనం వెనకపడటమే అవుతుంది.

మనభాషకంటె చిన్నభాషలు కలవారు, తమభాషను చాలాముందుకు తీసుకొని పోవడానికి, పరిపాలనాభాషగా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తుంటే, భారతదేశంలో ద్వితీయస్థాన మాక్రమించిన మనతెలుగుభాష విషయంలో ఆమాత్రం కృషిచేయకపోతున్నందుకు చాలావిచారం కలుగుతోంది. అందువలన భారతదేశంలో రెండవదైన ఈభాషకు తగినశక్తి, సంపదలను, పరిపాలనా, బోధనాభాషగా దీనికి తగినసౌష్టవాన్ని చేకూర్చినప్పుడే, మనప్రతిష్ఠ ఇనుమడించడానికి అవకాశం ఉంటుంది. ఉత్తరదేశీయులు దక్షిణదేశంలో మరొక భాషను నేర్చుకోవాలన్నప్పుడు తెలుగునే నేర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. మనం ఉత్తరదేశానికి చాలా సన్నిహితంగా, మధ్యగాఉన్నాము. మనద్వారానే ఉత్తరాదివారుకాని, దక్షిణాదివారుకాని, రాకపోకలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవలసిన అవసరాలుకూడా ఉంటాయి. అందువల్ల తెలుగును, హిందీలా కాకపోయినా, ద్వితీయభాషగా గుర్తించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దానికి తగిన జనాభాకలిగి కూడా మనంఉన్నాము. హిందీ, హిందీగా ఉన్నదనుకోవడం చాలా పొరపాటు. అది 5-6 రూపాల్లో ఉంది. లక్నోభాష మధ్యప్రాంతంవారికి తెలియదు. అలాగే కాశీవారిభాష ఇతరప్రాంతాలవారికి అంత సౌలభ్యంగాకూడా లేదు. కాని తెలుగుభాషకు ఆలాంటిపరిస్థితి ఏమీలేదు. ఏమూలవారైనా తెలుగును సులభంగా తెలుసుకోవడానికి, అందరూ ఒకే భావాన్ని వెలిబుచ్చుకోవడానికి వీలుగా ఇది అభివృద్ధిచెందింది.

భారతదేశంలో నిర్ణయింపబడిన భాషలు 14 ఉన్నాయి. ఈ 14 భాషలలో ఒక్క హిందీతప్ప మిగతావి మనభాషకన్నా చిన్నవే. అందువల్ల ఈభాషకు అన్నివిధాలా తగినశక్తి, సంపదలు కలుగచేసి, మనపరిపాలనా భాషగా దీనిని అభివృద్ధిచేయడానికి తీవ్రకృషి ఇకనుంచైనా ప్రారంభమౌతుందని ఆశిస్తూ, ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా! శ్రీ గోపాలకృష్ణయ్య ఇటువంటి తీర్మానాన్ని తీసుకొని వచ్చినందుకు వారిని చాలా అభినందించాలని పిస్తోంది. ఎందువల్లననగా తెలుగుభాష ప్రాధాన్యాన్ని చెప్పవలసిన మనిషి ఈనాడు మనకు అవసరమైనారు. తెలుగుభాష అధికార భాష కాకూడదని చెప్పేవారు ఎవరూలేరు. అందరూ కావాలని చెప్పేవారేకాని ఇప్పుడుమాత్రం సాధ్యంకాదని అంటారు. ఇప్పుడు కాకపోతే ఎప్పుడు సాధ్యమౌతుందో ఏ ఒక్కరూ చెప్పలేదు. గోపాల కృష్ణయ్యగారి తీర్మానంలో తెలుగుభాషను వెంటనే అధికారభాష చేయమని ఎక్కడాలేదు. క్రమేపీ అంచలవారీగా తెలుగును అధికారభాష చేయాలనిమాత్రం ఉన్నది. కనీసం ఈ చిన్నవిషయాన్నయినా అంగీకరించడం న్యాయం కాదా? నిజానికి తెలుగుభాష అధికార

భాష కావాలనేది ఒక ఆదర్శంగా ఉంచుకొంటున్నాము. అందుచేత అది అధికార భాష కావాలనే కోరికను, ఈరోజున అమలుచేయడంతో, ఆ ఆదర్శాన్ని నిలబెట్టినవారం అవుతాము. ఉపన్యాసాలద్వారా మాత్రం ఆదర్శాలు సిద్ధించవు. ప్రజలకు కావలసిన పనిని నిలబెట్టడానికి అధికారం కావాలి. అది ప్రభుత్వానికి ఉంది. ఈరోజున ప్రజలందరూ తెలుగు అధికార భాష కావాలని కోరుతున్నారు. ప్రజలందరూ దానిని మాట్లాడుతున్నారు. కొద్దిమంది ఉర్దూ మాట్లాడుతూ ఉండవచ్చు. ప్రజలందరూ మాట్లాడేభాష అధికారభాష కాదంటే ఆశ్చర్యంగాఉంది. ఆఫీసు గదులమధ్య ఇంగ్లీషులో కాగితాలు వ్రాస్తున్నారు. కాబట్టి తెలుగు అధికారభాష కాదంటే ఎంతమాత్రం నమ్మడానికి వీలులేదు. హృదయంలోను, మనస్సులోను ముమ్మూర్తులా ప్రజలమీద అధికారాన్ని పొందిన ఈ తెలుగుభాషను ప్రభుత్వం గుర్తించాలి. గుర్తించడం చాలా న్యాయం. దీనిని అమలు చేయడంలో మాకు కొన్ని చిక్కులున్నాయని చెప్పారు. అదికూడా మనం కొంత ఆలోచించవలసినదే. కాని ఎంతవరకు ఈ చిక్కులు నిజమైన ఆటంకాలు అవుతాయో మనం పరిశీలన చేయాలి. ఉద్యోగులలో కొందరికి తెలుగుభాషరాదు, వారిని ఏమి చేయాలి, వారు ఏరకంగా పరిపాలన చేస్తారనే ప్రశ్న ఒకటి ఉంది.

ఈ ప్రశ్న సామాన్యంగా వస్తూనేఉన్నది. తెలుగుభాష తెలియని ఉద్యోగస్తులు కొద్దిమంది ఉండవచ్చును. వారిని తీసివేయాలని మేము అనడంలేదు. నూటికి ఒక మనిషి కూడ ఉండనటువంటి, ఉద్యోగస్థుల తాలూకు ఇబ్బందులను గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, వేలాదిగా తెలుగు మాట్లాడుతున్న ప్రజానీకం యొక్క యిబ్బందులను గురించి ఎందుకు ఆలోచన చేయకూడదు? నిజంగా ఉద్యోగస్థులకు ఇబ్బందే కనక ఉన్నట్లయితే, వారికి తర్జుమా చేయడానికి ఒకరిద్దర్ని నియమించవచ్చును. ఒక స్టెనోగ్రాఫరును ఆఉద్యోగస్థుని దగ్గర వేయండి. దానివల్ల వచ్చిన యిబ్బంది ఏమీ ఉండదు. ఆ ఉద్యోగస్థుని తాలూకు యిబ్బందిని సాకుగా తీసుకొని ఈ విధంగా వాయిదా వేస్తూపోవడం, అందుచేత తెలుగును అధికార భాషగా చేయడానికి వీలులేదు అనడం ఉచితంకాదు. తెలుగు తెలియని అధికారులు ఉన్నందువల్ల వచ్చిన పెద్ద యిబ్బంది ఏమీలేదు. కాని ప్రజలకు తెలియని భాషలో పరిపాలన జరపడం మాత్రం న్యాయంకాదు. పట్టాభిరామారావుగారు విశ్వవిద్యాలయంలో, తెలుగు భాషను ప్రవేశపెట్టక పోవుటను గురించి మాట్లాడుతూ "అంతర్జాతీయంగా మన విద్యార్థులు కీర్తిప్రఖ్యాతులు గాంచవలసిన అవసరమున్నది; కేవలం తెలుగుభాషలోనే విద్యను అభ్యసించినట్లయితే విజ్ఞానవికాసాలకు అంత అవకాశం ఉండ"దని వారు చెప్పారు. అదికూడ ఒకరకమైన దృక్పథమే! ఈ విషయంలో కూడ మనం

ఆలోచించవలసియున్నది. మనం కూడ అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతుల కోసము పాటుపడవలసినదే! కాని మన ఆత్మను ముందునిలబెట్టుకొని, పై చోట వికసించడానికి ప్రయత్నం చేయాలి. మొదట దేశంలో తలెత్తి తిరిగిన తరువాతనే, పై దేశాలలో గుండెలమీద చెయ్యి వేసుకొని తిరగవచ్చు. మన దేశంలో, మన ప్రాంతంలో ఉన్న ప్రజానీకం, మన భాష మనకు లేకుండా ఉన్నదని బాధపడుతూంటే, ఎవరో ఇద్దరు ముగ్గురు మనుష్యులకు ఏనాడో, అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు గాంచడానికి అవకాశంకలుగుతుందనే ఉద్దేశంతో అందరికి పరాయిభాషలోనే విద్యగరపుట సరియైనవిధానంకాదు. మనం వికసించడానికి కావలసిన ప్రయత్నాలు మన సీమలోనే, మన గడ్డమీదనే జరగాలి. తరువాతమనం పైదేశాలలో అభ్యుదయాన్నిపొందవచ్చును. అందులో ఏమీసందేహం లేదు. అందుచేత అంతర్జాతీయమైన ఖ్యాతి గాంచడానికి, కావలసిన అవకాశాలు మన మాతృభాషద్వారానే లభిస్తాయి. మనయొక్క ప్రజ్ఞా ప్రభావాలను మాతృభాషద్వారానే పెంపొందించుకోవచ్చు. అంతేకాదు. ఏ ఒక్కభాషలో పాండిత్యము, ప్రకర్ష ఉన్నప్పటికిని, అన్నిభాషలమీద అదుపు ఆజ్ఞలు సంపాదించుకొనడానికి కావలసిన అర్హత ఏర్పడుతుంది. ఒక్క భాషలో పాండిత్యము ఉన్నట్లయితేసరి. కాని మనకు ఏ ఒక భాషకూడా సరిగా రాదు. అన్నీ వస్తాయి అనుకుంటాము. కానీ ఏ ఒక్కటికూడ సరిగా రాదు. అధ్యక్షా, ఈ సందర్భములో ఒక విషయము మనవిచేయక తప్పదు. ఇంతవరకు ఎప్పుడూ నేను అనలేదు. కాని యిప్పుడు చెప్పవలసిన అవసరం ఏర్పడుతోంది. ప్రస్తుతం ఉన్నటువంటి తమ వయస్సులో కూడ మీరు అనేక భాషలలో కృషిచేస్తున్నారంటే, ఈ సందర్భంలో నా సంపూర్ణ విశ్వాసం ఒక్కటే. ఒక భాషమీద సంపూర్ణమైన విశ్వాసం ఉన్నట్లయితే, ఇంకో భాషమీద అభిమానం కలుగుతుంది. అభిమానమే కాదు. ప్రవేశముగలిగి, ప్రావీణ్యతపొందడానికి అవకాశం ఉంటుంది. అందుచేత మాతృభాషను మరచిపోతే ఇంకో భాషపై అధికారాన్ని సాధించలేము. అందుచేత తప్పనిసరిగా తెలుగుభాషకు ప్రముఖస్థానాన్ని యిచ్చి తీరాలి. ఆరోజునే అంతర్జాతీయంగా మనం వికసించడానికి అవకాశం కలుగుతుంది.

"సైన్సు మిషన్లు లేవు; పార్టుహేండు వ్రాసేవాళ్ళు లేరు" అనే ఒక అభిప్రాయం ఉన్నది. ఈ సందర్భంలో ఒక్క విషయం మనవి చేస్తున్నాను. నిజంగా ప్రభుత్వానికి ఒక మనసు అనేటటువంటిది ఉన్నట్లయితే, ఒక తీక్షణమైనటువంటి పట్టుదలే కనక ఉన్నట్టయితే, సైపు మిషన్లులేవు అనే బాధ మనలను నిర్బంధము చేయదు. ఆ బాధ మనలను ముందరకు పోకుండా ఆటంకపరచదు. నిజంగాకనక సైపురైటర్ల విషయంలో ప్రభుత్వానికి యిబ్బంది

ఉన్నట్లయితే, ఒక సూచన చేయదలచాను. పదే పదే అవకాశం కలిగినప్పుడల్లా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని మనం బ్రహ్మచారి అంటూంటాం. మాటవరుసకే అంటూ ఉంటాం అనుకోండి! ఈ రోజున యీ టైపురైటర్లు అనే సంసార్ని, వావిలాల గోపాలకృష్ణయ్యగారి సంచీలో కనక వేసినట్లయితే మరుక్షణంలో మనకు కావలసినన్ని టైపురైటర్లు ఆయన తెప్పించి పెడతారు. మీరు ఆ బాధ్యత ఆయనకు యిచ్చినట్లయితే ఆ యిబ్బంది ఆయన పడతారు. అందుచేత టైపురైటర్లులేవు అనేది ఒకసాకుగా మాత్రం చేయవద్దని కోరుతున్నాను. టైపురైటర్లుకోసం మనంప్రయత్నంచేసినట్లయితే, తప్పనిసరిగా మనకు లభ్యం అవుతాయి. ప్రస్తుతంలో ఆటైపురైటర్లుకు, తెలుగు టైపిస్టులకు పని ఎక్కడఉన్నది? మనం తెలుగును అధికారభాష చేయకుండా, ప్రతినిత్యం ఆ భాషను ఉపయోగించకుండా ఉన్నప్పుడు వాటి వినియోగానికి, ఆస్కారం ఎక్కడఉన్నది? తెలుగును అధికారభాషగా చేయకుండా ఉన్నంతకాలం, ఆ టైపురైటర్లు ఉన్నాగాని, వాటి ప్రయోజనం ఏమిటి? అందుచేత ముందు వీటికి డిమాండు సృష్టించండి. ఆడిమాండు తెలుగును అధికారభాషగా చేసినప్పుడే వస్తుంది. ఈ రోజున తెలుగు అధికారభాషగా ఉన్నదా లేదా అనే తర్జన భర్జనలు నేను చేయదలచలేదు. ఈ రోజున ప్రతిగ్రామంలోను, పట్టణంలోను ప్రజలు మాట్లాడేభాష తెలుగు. దానినిబట్టిచూస్తే అది అధికారభాషగా ఎప్పుడో అయిపోయినది. ప్రజలు మాట్లాడే భాష అది. కాని ప్రభుత్వ వ్యవహారాలు మాత్రం ఆ భాషలో జరగడంలేదు. అంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక అఖాతాన్ని ఈ విధంగా ఏర్పరుస్తున్నారు. ఈ అఖాతాన్ని ఈ విధంగానే పెంచుకుంటూ పోయినట్లయితే, అందులోపడి మునిగిపోవలసి వస్తుంది. ఈరోజున మనం ప్రజాస్వామిక యుగంలో ఉన్నాము. ప్రజాస్వామికంఅంటే ప్రజలచేత, ప్రజలవల్ల, ప్రజలకొరకు పరిపాలన కావాలి. ప్రజలవల్ల ఈనాడు పరిపాలన సాగడంలేదు. ఎందుచేతనంటే ప్రజలు మాట్లాడే భాషలో పరిపాలన సాగుటలేదు. ప్రజలమాతృభాష అయిన తెలుగులో పరిపాలన జరిగినప్పుడే ప్రజాస్వామికానికి నిర్ధారణ కనపడుతుంది. ఇప్పుడు మనం ఊరికే ప్రజాస్వామికం అనేక ళేబరాన్ని చూస్తున్నాము గాని, అందులో కుళ్లిన పదార్థమేకాని జీవంఏమీ లేదు. ప్రజాస్వామికంలో ఆ స్పిరిట్ కూడ కనుపించాలి. ప్రజాస్వామికం అనేటటువంటి spirit కూడ నిలబడాలంటే, ప్రజలతాలూకు భాషను ఉపయోగించాలి. అసలు భాషఅంటే ఏమిటని ప్రశ్నిస్తున్నాను భాషఅంటే, భావాలకు తొడిగిన ఒక కవచం. అంతకంటె మరొకటికాదు. ప్రజలయొక్క భావాలను మనం మరుగుపరచడానికి ప్రయత్నం చేయాలనుకొన్నప్పుడు, పరాయిభాషను మనం ఉపయోగించవలసిన అవసరం ఏర్పడుతుంది. ఈరోజున ప్రజలకు ఉన్నటువంటి విజ్ఞాన వికాసాల స్థాయి మనకుతెలుసు. వారిఆర్థిక స్థితి

గతులుకూడ మనకుతెలుసు. ఏదైనా ఒక కాగితాన్ని ఇంగ్లీషులో వ్రాయా లంటే, ప్రక్కనఉన్న లిటికెంటుదగ్గరకు పోవలసివస్తున్నది. ఆయనకు పదో పాతికో చెల్లించుకోవలసివస్తుంది. అందుచేత ప్రజలమధ్య పనిచేయడానికి అలవాటుపడిన ప్రతిమనిషికూడ తెలుగుభాష కావాలనే కోరుతాడు. ప్రభుత్వంయొక్క గుట్టుమట్లు, లోతుపాతులు ప్రజలకు తెలియకూడదని అను కొన్నట్లయితే, పరిపాలనను ఇంగ్లీషులో సాగించి, తెలుగువారిమీద మనం అధికారాన్ని ఉంచుకొంటాము. ఈ రకమైన అభిప్రాయాలు ప్రభుత్వానికి ఉన్నాయని నేను ఆపాదించడంలేదు. కాని ఈ విషయంలో ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచన చేయాలి. మాతృభాషైన తెలుగును, అధికారభాషగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిని వెంటనే అమలుచేయాలని చెప్పడంలేదు ఒక కార్యక్రమాన్ని రూపొందించండి. అన్నిడిపార్టుమెంటులలోను ప్రవేశపెట్ట నక్కరలేదు. కనీసం, ఒక డిపార్టుమెంటులో ప్రయత్నం చేయండి. ఈ రోజున శాసనసభలో తెలుగే అధికారభాషగా ఉన్నది, రాజ్యాంగం ప్రకారం చూచి నట్లయితే ఇంగ్లీషే అధికారభాష. కాని ఈ రోజున ఒకతీర్మానము చేయ నక్కరలేకుండానే తెలుగే అధికారభాష అయినది. కారణం ఏమిటి ? అక్కడ ఒకహృదయము ఉన్నది. ఒకమనస్సుఉండి, ఆ మనస్సు ఒక డైరక్షన్ యిచ్చింది. మరుక్షణంలోనే తెలుగు శాసనసభలో అధికారభాష అయినది. అందుచేత ఏపనిఅయినా చేయడానికి హృదయము, మనస్సు లోపించినట్లయితే ప్రయోజనం ఉండదు. దీనికోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలని, రియాలిటి పేరుతో ఐడియల్సును మరుగుపరచకూడదని విజ్ఞప్తి చేస్తూ, అధ్యక్షా!, ఈ అవకాశం యిచ్చినందులకు తమకు నా నమస్కారములు.

శ్రీ యం. ఆర్. అప్పారావు (నూజివీడు): అధ్యక్షా, ఈ తీర్మానాన్ని శాసనసభలో తీసుకొని వచ్చినందులకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని అభినందిస్తున్నాను. తెలుగుభాషను ప్రభుత్వంలో, శాసనసభలో ఉపయోగించా లని, అధికారభాషగా చేయాలని మనమందరం అంగీకరించినదే. దానిగురించి క్రొత్తగా చెప్పవలసినది అంతగాలేదు. కాని ఈ కార్యక్రమం త్వరగా జరగడం లేదని మాత్రమే శ్రీ గోపాలకృష్ణయ్యగారు మనముందుకు దీనిని తీసుకుని వచ్చారు. అధ్యక్షా, తమరుకూడ ఈ కార్యక్రమంలోనే చాలకాలంనుంచి నిమగ్నులై ఉన్నారు. సుమారు 20, 25 సంవత్సరాలనుంచి తెలుగును అధికారభాషగా చేయాలని, తమరు కూడ కృషి చేస్తున్నారు. తెలుగుభాషను, ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగించడంలో ఏవిధమైన యిబ్బంది, బాధ లేదనే నా ఉద్దేశం. శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు టైపు మిషన్సు లేవు అనే కారణంకూడ అంతగా నిలబడదు. ఈ టైపురైటర్లు తయారు చేసినవాళ్ళు

నలుగురయిదుగురు నాతో మాట్లాడి ఉన్నారు ప్రభుత్వం పుచ్చుకోడానికి సిద్ధంగా ఉన్నట్లయితే, వారు వెంటనే తయారుచేసి యిస్తారు. మదరాసులో హోల్డా టైపురైటర్ల ఫాక్టరీకూడ ఉన్నది. నాకు ఆ కంపెనీతో పరిచయం ఉన్నది; ప్రభుత్వం సంవత్సరానికి యిన్ని చొప్పున, ఇన్ని సంవత్సరాలలో మొత్తం యిన్ని టైపురైటర్లను తీసుకొంటామంటే, వారు తయారుచేసి యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అందుచేత టైపుమిషన్సు లేవు అనేది పెద్దసమస్య కాదు. ఇక తెలుగురానివాళ్ళు ఉద్యోగాలలో కొద్దిమంది మాత్రమే ఉంటారు. ఈనాడు ప్రపంచంలో చూచినట్లయితే, ఇంగ్లీషు రానటువంటి రష్యన్ నిపుణులు ఎంతోమంది ఇంగ్లండువెళ్ళి తమ పనులు చక్కబెట్టుకొంటున్నారు. అలాగే ఇతర దేశాలలోకూడ జరుగుతోంది. ట్రాన్స్లేటర్సును బెట్టుకొని తమ కార్యాలను చక్కబెట్టుకొంటున్నారు. ఆవిధంగానే, అవసరం అయితే కొద్దికాలంపాటు మనంకూడ చేయవచ్చు. మనం అభివృద్ధి చెందాలంటే మన భావాలు మనం పైకి స్పష్టంగా చెప్పుకునే స్థితిలో ఉండాలి. మన భావాలను మనం వ్యక్తపరచాలన్నా, ప్రజలకు ప్రభుత్వానికి సన్నిహిత సంబంధం ఉండాలన్నా స్వభాష చాల అవసరం. ప్రస్తుతం అసెంబ్లీలో చూస్తే 90 వంతులు తెలుగులోనే వ్యవహారాలు సాగుతున్నాయి. అంతేకాకుండా దరఖాస్తులు మొదలైనవికూడ అసెంబ్లీలో తెలుగులోనే యిస్తున్నారు. కాబట్టి వెంటనే మనము ఒక తీర్మానంచేసి అమలుచేయడం అవసరం. తరువాత ఉన్నతస్థాయిలో కూడ, విద్యాసంస్థలలో మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి. ఇప్పుడు సెకండరీ విద్యాస్థాయివరకు, మాతృభాషలోనే విద్యాబోధన జరుగుతున్నది. యూనివర్సిటీలలో కూడ మాతృభాషలో విద్యాబోధన చేయవచ్చునని రాధాకృష్ణన్‌గారి రిపోర్టులో ఉన్నది. దానిప్రకారం తెలుగును మన విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా చేయవచ్చు. ఇంగ్లీషు కాకుండా మాతృభాషలలో విద్యాబోధన విశ్వవిద్యాలయాలలోకూడ గరపినట్లయితే, ఇతర దేశాలలో మనకు పలుకుబడి ఉండదు అనే వాదము ఒకటి ఉన్నది. మన విద్యార్థులు ఇప్పుడు ఇంటర్; B. A. లు పాసు అవుతున్నారేగాని, వారియొక్క భావాలను స్పష్టంగా ఇంగ్లీషులో వెలిబుచ్చలేకుండా ఉన్నారు. అంతేగాక ఎంతటి పాండిత్యాన్ని మనవారు ఇంగ్లీషులో సంపాదించినప్పటికీ, షేక్స్పియరు లాగ ఇంగ్లీషులో కవిత్వం వ్రాసేవారు బహు అరుదు. అసలు లేరేమో అనవచ్చు. 150 సంవత్సరాలనుంచి ఆ భాషతో మనకు పరిచయం ఉన్నప్పటికీ, దానిపై ఆధిపత్యం మనకు యింతవరకు రాలేదు. భాష అనేది రక్తంతో పుట్టుకొని రావాలి. మధ్యలో నేర్చుకున్న భాషతో ఉత్తమమైన సారస్వతాన్ని వెలువరించలేము. మన పెద్దకవులందరు, రవీంద్రనాద్ టాగూర్ మొదలైనవారు తమ ఉత్తమకవితను మాతృభాషలలోనే రచించారు. రవీంద్రులు బెంగాలీలోనే

తమ రచనలు సాగించారు. కాని ఇంగ్లీషులో మాత్రం వ్రాయలేదు. మన భాష అభివృద్ధి చెందినప్పుడే, మన ఆత్మ అభివృద్ధి చెందుతుంది. ఇక సైన్సు విషయంలో భాష అడ్డువస్తుంది అనేవారు ఉన్నారు. ఈనాడు రష్యా జర్మనీలలో చూచినట్లయితే, సైన్సు అభివృద్ధి అంతా రష్యన్, జర్మనీ భాషలలోనే జరుగుతున్నది. వారు ఆ సైన్సుపదాలను ట్రాన్సులేటు చేసుకుని వారిభాషలలో వ్రాసుకొన్నారు. అలాగే మనం ఈ సైన్సుపదాలను ఏ భాషలోకి తర్జుమా చేసుకుంటే బాగుంటుంది అనేది ముందుగా ఆలోచించుకోవాలి. All India terms ఉండాలా ? లేక International terms ఉ ుడాలా అన్నది నిర్ధారణ చేసుకొని, దానికి ఒక నిపుణుల కమిటినివేసి తేల్చవచ్చు.

Experts ను వేసుకుని అనేక international terms కు కూడా మనం పదాలను నిర్ణయం చేసుకోవాలి. ఈమధ్యనే తమరు ఒక కమిటీని వేశారు. తెలుగులో సాంకేతిక పదాలను తయారుచేయడానికై తొందరలోనే Political, economic terms—

మిస్టర్ స్పీకర్ : అకాడమీ పెట్టాము.

శ్రీ యమ్. ఆర్. అప్పారావు : అకాడమీ పెట్టారు. అన్నీ తయారు అవుతున్నాయి. ప్రభుత్వంకూడ ఒప్పుకున్నదే, వారికి అభ్యంతరంలేదు. త్వరలో అమలు చేయాలనేతప్ప basic policy లో ఏమీ తేడా కనిపించడంలేదు. విశాలాంధ్ర మనం సాధించుకున్నందుకు చిహ్నంగా ఈ పనిని తొందరగా చేయాలని, అవసరమైతే ఒక సెలక్టు కమిటీనైనావేసి తొందరగా చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఈ తీర్మానాన్ని తెచ్చినందుకు సంతోషిస్తున్నాము. మొన్నకూడ ఈ విషయం సభముందుకు వచ్చింది. తమరు ఒక కమిటీవేసి తెలుగును ప్రభుత్వ భాషగా చేయడానికి తోడ్పడుతున్నందుకు నా హృదయపూర్వక వందనాలు అర్పిస్తున్నాను. శాసనసభలో ఎక్కువగా తెలుగులోనే వ్యవహారం జరుగుతోంది. సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబులుకూడ తెలుగులోనే చెబుతున్నారు. కాని అసలు ప్రశ్నకు సమాధానంమాత్రం ఇంగ్లీషులోనే ఇంకా గౌరవ మంత్రులు చెబుతున్నారు. నాబోటివారికి అది ఏమీ తెలియకుండా ఉన్నది. అందువల్ల సప్లిమెంటరీ ప్రశ్నలు వేయడానికికూడ అవకాశం లేకుండా ఉన్నది. దయచేసి తమ హయాంలో సెక్రటేరియట్‌నుంచి వచ్చే జవాబులుకూడ తెలుగులోనే వచ్చేటట్లు చేయగలిగితే మమ్ములను రక్షించినవారు అవుతారు. అసలు ప్రశ్నలకు జవాబులుకూడ మంత్రులు తెలుగులో చదివేటట్లు ఏర్పాట్లు చేస్తారని

ఆశిస్తున్నాను. ఇక జిల్లా ప్లానింగు కమిటీల విషయం చెబుతాను. అక్కడ కలెక్టరు, జిల్లా ప్లానింగు ఆఫీసరు, పెద్ద staff ఉన్నది. వారందరు తెలుగువారే అయి ఉంటారు. జిల్లా ప్లానింగు కమిటీ సమావేశాలలోకూడ ఎజెండాలను తెలుగులోనే ఇచ్చి, ఆఫీసర్లు జరిగిన కార్యక్రమాలను తెలుగులోనే చెప్పే ఏర్పాట్లుచేస్తే బాగా అనుకూలంగా ఉంటుంది. ఈ మధ్య నేను అనేక గ్రామాలు తిరుగుతున్నాను. తెలుగుమాత్రమే చదువుకున్న పంచాయితీబోర్డు ప్రశిడెంటులు తమకు ఇంగ్లీషులో పంపిన నోటీసులను చదువుకోలేక వాటిలోఉన్న విషయాలను తెలుసుకొనడానికి ఏ మాష్టరు దగ్గరకో వెళ్ళవలసి వస్తున్నది. పంచాయితీ ఆఫీసర్లు తెలుగులోనే నోటీసులను పంచాయితీ ప్రశిడెంటులకు పంపి తెలుగులోనే సమాధానాలను తీసుకునే ఏర్పాట్లు చేయవలసిందని కోరుతున్నాను. ఈ విధంగా ఈ మూడు స్థాయీలలోను తెలుగులో కార్యక్రమాలు జరిగేటట్లు ఏర్పాటుచేసి తెలుగు అభివృద్ధికి తోడ్పడాలని ప్రార్థిస్తున్నాను. హరిజనుల విషయం కొంత చెప్పుకోవలసి ఉన్నది.

మిస్టర్ స్పీకర్: హరిజనులకు కూడా తెలుగు కావాలని చెప్పండి.

శ్రీ పి. గున్నయ్య: ప్రతి నెల 30 వ తారీఖున ప్రతి జిల్లాలోను ప్రభుత్వము ఇచ్చిన డబ్బు ఖర్చుచేసి కలెక్టర్లు, తాసిల్దారులు హరిజన దినోత్సవాలు చేస్తున్నారు. అస్పృశ్యతా నిర్మూలనకు సహాయపడుతుందనే ఉద్దేశంతో ఇట్లా చేస్తున్నారు. ఇవి సరియైన మార్గంలో జరగడంలేదని నా ఉద్దేశం. కలెక్టరు కాని తాసిల్దారు కాని రెవిన్యూ ఇన్‌స్పెక్టరు కాని ఈ ఉత్సవాలను హరిజనవాడలలో జరిపితే తప్పకుండా ఈపని జరిపించడానికి గ్రామస్థులుపూనుకుంటారు. ఒక చిన్న దృష్టాంతం. సబ్ కలెక్టరు బ్రాహ్మణుడు. గ్రామానికి క్యాంపు వచ్చినపుడు హరిజనవాడలో కూర్చుంటే గ్రామ మునసబ్, కరణాలు, అందరూ అక్కడకే వస్తారు.

మిస్టర్ స్పీకర్: అక్కడ కూడ అంతా తెలుగులో చెప్పమంటారు. ఆ మాట చెప్పండి.

శ్రీ పి. గున్నయ్య: ఇవి అన్నీ తెలుగులో చెప్పి హరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని నా ప్రార్థన. హరిజనులకు ప్రత్యేకంగా హాస్టల్సు పెట్టడం— ఈ రకంగా వేరువేరుగా ఏర్పాట్లుచేయడంవల్ల లాభంలేదుఅనే అభిప్రాయంతో social welfare అని డిపార్టుమెంటు ఏర్పాటుచేశారు. నిజానికి ఈ రిజర్వేషన్ ఉన్నంతకాలం హరిజనులకు స్వరాజ్యం వచ్చినట్లు కాదు. నేను ఏమిచెప్పినా రిజర్వు మెంబరు గున్నయ్యా చెప్పినదే కదా అని శ్రద్ధ తీసుకోరు. ఇతర మెంబర్లు చెబితే శ్రద్ధ తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్ : హరిజనుల సంగతి అయిపోయిందికదా !

శ్రీ పి. గున్నయ్య : కాశిరెడ్డిగారు కాని, రామచంద్రారెడ్డిగారు కాని హరిజనులను గురించి వారి నివేశన స్థలాలను గురించి ఏమిచెప్పినా ప్రభుత్వం చర్యతీసుకుంటున్నది. హరిజన శాసనసభ్యులు హరిజనుల విషయమై చెప్పే సరికి, ఏమిటో అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. హరిజనులకు సర్వవిధాలా తోడ్పడి తెలుగులో వ్యవహారాలు సాగించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. నరసింహప్పారావు : అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారి తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. తెలుగుదేశం గురించి తెలుగువారి గురించి తెలుగుభాష గురించి తమరు న్యాయవాద వృత్తిని విడిచి పెట్టినప్పటినుంచి పాటుపడు తున్నందుకు మా కృతజ్ఞతా వందనాలు అర్పిస్తున్నాను. ఒరిస్సా రాష్ట్రంలో అన్ని వ్యవహారాలు, కోర్టులలోకూడ, ఒరియా భాషలోనే నడుపు కుంటున్నారు. తమిళనాడులో కూడ అట్లే ఉన్నది. అంగ్రులమైన మన మందరము తెలుగులోనే వ్యవహారాలు నడుపుకొనడం బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లా బోర్డులో 1937 వ సంవత్సరంలోనే తెలుగు టైపిస్టును వేసుకొని ఎజెండాను తెలుగులోనే టైపుచేయించి వ్యవహారం చేసుకొనేవారం. తెలుగు టైపిస్టును మద్రాసు నుంచి తెప్పించి వేసుకొన్నాము. మనము ఆంధ్రులము కనుక మన తెలుగుభాషలోనే correspondence అంతా జరిపి, ప్రజలకు సౌకర్యము కలుగచేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ కృష్ణమాచారి (సంగారెడ్డి - జనరల్) అధ్యక్షా, తెలుగు భాషను గురించి ప్రశ్నల రూపముగా గాని, తీర్మానాల రూపకముగా గాని మన అసెంబ్లీలో పదేపదేవస్తున్నది. దీనిమీద తుదినిర్ణయము తీసుకోకుండా సమాప్తము చేయడము జరుగుతున్నది. నా ఉపన్యాసము చెప్పేముందు, తెలుగు భాష విషయములో అధ్యక్షులు వారు చూపినశ్రద్ధకు నాధన్యవాదాలు అర్పిస్తున్నాను. మనం ఆంధ్ర ప్రదేశలో వున్నాము. మనము తెలుగు వారము విశాలాంధ్రను కూడ సంపాదించుకొన్నాము. కాని మన భాషను మన పరిపాలనలో మాత్రము ఇంతవరకు అనుసరింపజేయలేదు. మన భాషను అధికారభాషగా చేయడానికి తగినచర్యలు తీసుకొనడములేదు. తెలంగాణాలో ఉర్దూభాష ఈవిధముగానే అభివృద్ధిపొందినది. గ్రామాలలో వారివ్యవహారములన్నీ ఉర్దూభాషలోనే చేసుకొనేవారు. దీనివలన ప్రజలకు ఏవిధమైన నష్టము కలుగలేదు. ఇప్పుడు మనకు ఇంగ్లీషుభాషయే పరిపాలన భాషగావుంది. సామాన్య ప్రజానీకానికి ఇంగ్లీషులో ఏదైనా కాగితములువస్తే తెలియదు. తహశీలుదారు ఏవైనా నోటీసులు గ్రామకరణాలకు పంపిస్తే ఇంగ్లీషులోవుండుటచే వారికి తెలియక ఆ పని కాస్త అయిపోయినతరువాత

వారు హాజరుఅవడము జరుగుతూవుంటుంది. మన తెలుగుభాషకు సంపూర్ణమైన పదజాలమువుంది. దానికి అధికారభాషగా చేసేదానికి ఎందుకు వెనుకంజ వేయుచున్నదో అర్థము కాకుండావుంది. ఉర్దూను ఏవిధముగా అభివృద్ధిలోనికి తీసుకొనివచ్చారో ఆవిధముగా తెలుగుభాషనుకూడ అభివృద్ధిపరచవలసిన అవసరంవుంది. ఈతీర్మానాన్ని తీసుకొనివచ్చిన వావిలాల గోపాలకృష్ణయ్యగారికి నాధన్యవాదాలు తెలుపుతూ, తెలుగుభాషను అధికారభాషగాచేసి, సామాన్య ప్రజానీకానికి అందుబాటులోనికి తీసుకొనిరావాలని చెపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. రాములు (హుజూరాబాదు-రిజర్వుడు) : అధ్యక్షా, మనదేశానికి స్వాతంత్ర్యంవచ్చి 11 సంవత్సరములు అయింది. భాషారాష్ట్రాలుకూడ ఏర్పరచుకొన్నాము. కాని మనరాష్ట్రములో మనభాషలో ఇంకా పరిపాలన నడవడము లేదు. ప్రభుత్వమునకు దరఖాస్తులు పెట్టుకోవాలన్నా, ప్రజలకు వారినుంచివచ్చినా ఇంగ్లీషులోనే నడుస్తున్నవి. దానిలో ఏవిషయమువ్రాశారో తెలియడములేదు. ఇప్పుడు అయినా ఖచ్చితమైననిర్ణయము తీసుకొని తెలుగు భాషలోనే మన పరిపాలన నడిపించడానికి ప్రయత్నించవలయును. తెలుగు మనమాతృభాష. మన భాషను మనం గౌరవపరచుకోపోతే మనలను మనము అగౌరవపరచుకొన్నట్లే. ఇతర దేశాలలో మన భాషకు ఎక్కువ గౌరవము వుంది కాని మన దేశములో మనకు గౌరవం లేకుండాపోయింది. కార్యకలాపాలన్ని తెలుగులోనే చేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను. ఈ తీర్మానము ప్రవేశపెట్టిన వావిలాల గోపాలకృష్ణయ్యగారికి నాఅభివందనలు.

*శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం-రిజర్వుడు) : అధ్యక్షా, ఈనాడు మనం వుండేది తెలుగు రాష్ట్రము. మనరాష్ట్రంలో అతి ప్రధానమైనది తెలుగు భాష. ఇంతవరకూ మనం విదేశభాషను ఉపయోగిస్తూవచ్చాము. చిరకాలంగా మన స్వంత భాషను దూరంగా పెట్టి యితర భాషలను గౌరవిస్తున్నాం. మన తెలుగుభాషను నిర్లక్ష్యం చేయడం విచారకరం. మన ప్రభుత్వ కార్యాలయాలలో విదేశభాషను వాడడంవల్ల ప్రజలకిది అర్థంకాక నానా యిక్కట్లు పడుతున్నారు. పరిపాలనా వ్యవహారాలు ప్రజలకు అందుబాటులో వుండడానికి తక్షణమే ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగుభాషను ప్రవేశపెట్టాలి. తెలుగు భాషను అభివృద్ధి చేయడం అత్యవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత హరిజన విద్యార్థులకు వసతిగృహాలలోకల్పించే సౌకర్యాలు చాలడంలేదు. ఈనాడు అతివృష్టివల్ల, అనావృష్టివల్ల కొన్నిచోట్ల పంటలు పాడైపోయాయి. దాని ఫలితముగా ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయాయి. సామాన్య ప్రజలు

కొనుక్కోలేని పరిస్థితిలో వున్నప్పుడు హరిజన విద్యార్థులకు యిచ్చే 15 రూపాయలు ఎట్లా సరిపోతాయి? గతంలో ఒకమోస్తరుగా ధరలుండేటప్పుడు 20 రూపాయలిచ్చేవారు. పెరిగిన ధరలను దృష్టిలో వుంచుకోవాలి. రాష్ట్రం మొత్తంమీద 15 రూపాయల చొప్పున యివ్వాలని తీర్మానించారు. ఇది చాలా విచారకరమైన విషయము. హరిజన విద్యార్థులకు 20 రూపాయలచొప్పున యిచ్చి పూర్వం వుండేసౌకర్యాలను కల్పించాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తరతరాలనుండి వస్తున్న తెలుగుభాషలోనే ప్రభుత్వకార్యాలయాలను నడిపించాలి. ప్రతిజిల్లాలోనూ తెలుగులోనే వ్యవహరించాలనీ, తెలుగు సాంప్రదాయాన్ని అమలు పరచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి నా హృదయపూర్వకవందనాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ యస్. పెద్దన్న (ఖమ్మం-రిజర్వుడు): అధ్యక్షా, మాతృభాషలోనే పరిపాలన వుండాలనే యీతీర్మానాన్ని బలపరుస్తూ కొన్నిసూచనలను చేయ దలచుకున్నాను. దాదాపు 200 సంవత్సరాల బ్రిటిషుపరిపాలనలో మనమీద రుద్దబడిన ఇంగ్లీషుభాషతో తెలుగుభాషను మిశ్రమముచేసి పూర్తిగా తెలుగులోనైనా, లేక పూర్తిగా ఇంగ్లీషులోనైనా మాట్లాడలేకపోతున్నాము. అసలు ఇగ్లీషు రానివారుకూడా పూర్తిగా తెలుగులో మాట్లాడలేకపోతున్నారు. ఈఅలవాటు క్రిందితరగతులనుండి మంత్రులవరకూ వున్నది. మనం ఎన్నో త్యాగాలుచేసి పరిపాలనా సౌలభ్యంకోసం భాషారాష్ట్రాలను యేర్పాటు చేసుకున్నాము. కాని ఇంతవరకూ భాషమారకపోవడం ఆశ్చర్యకరంగా ఉన్నది. ముక్కోటిఆంధ్రుల కృషిఫలితముగా ఆంధ్రులకు రాష్ట్రం సిద్ధించినదిగాని ఆరాష్ట్రంలో మాతృభాష సిద్ధించలేదు. శాసనసభలో ప్రశ్నలసమయంలో తెలుగులో ప్రశ్నలనుఅడిగినప్పటికీ మంత్రులు ఇంగ్లీషులోనే సమాధానం చెప్పుకుపోవడంవల్ల చాలమందికి అర్థం కావడంలేదు. ప్రశ్నోత్తరాలేకాక యావత్తు సభాకార్యక్రమం తెలుగులోనే వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని గురించి అధ్యక్షులవారు కృషిచేస్తున్నారు. ఈ తీర్మానం ప్రవేశపెట్టిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెలుగులోనే మాట్లాడేవారు, మాట్లాడుతారు. నేను కొన్ని ప్రశ్నలను పంపించగా వాటికి కొన్ని వివరాలు కావాలని మన ఆఫీసువారు ఇంగ్లీషులోవ్రాసి త్రిప్పి పంపారు. వాటిని ఎట్లా సవరించాలో అర్థంకాక అట్లానే పడేసివుంచాను. మొన్న పంచాయతీ సమితులపై వచ్చిన బిల్లు తెలుగులో యిచ్చినందువల్ల దానిని శ్రద్ధగా చదివి కొన్ని అంశాలపై అభిప్రాయం యివ్వడానికి నాకు అవకాశం కలిగింది. బిల్లు తెలుగులో వుండడం వల్ల దానిని చదువబుద్ధి అయినది; సక్రమముగా చూడబుద్ధి అయినది.

గత Assembly session prorogue చేసినట్లు గవర్నరుగారినుండి ఇంగ్లీషులో Circular వచ్చింది. ఆ Circular యొక్క అర్థము తెలియక పదిమంది వద్దకుపోయి అర్థము తెలుసుకోవలసి వచ్చినది. ఈ Circular తెలుగులో వున్నట్లయితే ఒకరివద్దకు పోయే అవసరము వుండేదికాదు. ఇంగ్లీషువారిని దేశమునుండి వెళ్లగొట్టినాము. వారిపద్ధతులను భాషనుమాత్రము యింకా అనుసరిస్తూనే వున్నాము. ఈవిషయములో ప్రభుత్వానికి పెద్దఇబ్బంది ఏమి వున్నదో అర్థముకాలేదు. శాసనసభా పరిపాలనా కార్యక్రమమంతా ఇంగ్లీషులోనే జరుగాలని rule వుంది. కాని ఆచరణలో తెలుగు భాషలోనే జరుగుతూ వుంది. ఇందుకు చాలా సంతోషము. అందుచేత మన పరిపాలనా వ్యవహారమంతా మాతృభాషయిన తెలుగులోనే జరుగడానికి మీలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుచున్నాను. మరొకవిషయ మేమంటే శాసన సభ్యులు ప్లానింగు కమిటీలకు వెళ్లుతుంటారు. అక్కడ కలెక్టర్లు మొదలగు ఆఫీసర్లు ఇంగ్లీషులో మాట్లాడమువల్ల మాకు అర్థముకాదు. వారికి తెలుగువచ్చినాకూడ సాధారణముగా మాట్లాడరు. మనమంతా ఆంధ్రులము. విశాలాంధ్ర లభించింది. అందుచేత ఇప్పట్నుంచి పర భాషలో కాకుండా మన మాతృభాషలోనే వ్యవహారాలు జరిగేటట్లు చేయాలి. ప్రభుత్వము తలచుకుంటే ఇదేమంత పెద్దసమస్య కాదు. అందుచేత ఈ విషయము ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన తీర్మానాన్ని కాదనేవారు ఎవ్వరూ బహుశా ఈ శాసన సభలో వుండరనుకుంటాను. ముఖ్యముగా మన రాష్ట్రము మదరాసులో కలిసి వున్నప్పుడు మొత్తము రాష్ట్రానికి 4 భాషలుండేవి. అందుచేత ఆయా ప్రాంతాలలో ప్రాంతీయ భాషలు ఒక్కొక్క జిల్లాలో Experimental గా ప్రవేశపెట్టినారు. నాకు తెలిసినంతవరకు ఆంధ్రప్రాంతానికి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగులోనే పరిపాలన అంతా జరగాలని ఉత్తర్వులు పంపినారు. అప్పటినుంచి యిప్పటివరకు Experiment చేస్తూనే వున్నారు. కాని యింత వరకు ఒక నిర్దుష్టమైన కార్యక్రమమేదీలేదు. స్థానిక సంస్థలలో rate payers నోటీసులు వగయిరా జారీచేయడ మంతా ఇంగ్లీషులోనే జరుగుతున్నది. మన రాష్ట్రము Composite state లో వున్నప్పుడు స్థానిక సంస్థలలో అయినా try చేయమని ఉత్తర్వులు పంపినప్పటికీ జరుగలేదు. అందుచేత ఇప్పటికయినా local bodys లో manlatory గా అయినా try చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మనకు ఆంధ్ర రాష్ట్రమువచ్చి 5 సంవత్సరము లయింది. విశాలాంధ్రవచ్చి 2 సంవత్సరములకు పైగా అయింది. ప్రభుత్వము ఎంత కృషి చేస్తున్నప్పటికి తెలుగును

ప్రభుత్వభాషగా ప్రకటించలేదు ఈ విషయములో మీవంటి పెద్ద లంతా కృషి చేస్తూనే వున్నారు. రెండవ విషయము ఇప్పుడు S. S. L. C. వరకు విద్యాబోధన తెలుగులో జరుగుతూ యూనివర్శిటీ విద్య మాత్రము ఇంగ్లీషులో జరుగడమువల్ల విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నవి. అందుచేత యూనివర్శిటీలలోకూడ మాతృభాషలో విద్యాబోధన చేయాలని ప్రభుత్వము యూనివర్శిటీలకు సలహా యివ్వాలని కోరుతూ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో ప్రవేశపెట్టడానికి జరుగుతున్న కృషిని expedite చేయవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (బన్సువాడ) : అధ్యక్షా, నేను ఈ తీర్మానముపై ఇదివరకే మాట్లాడినాను. తమరు అంగీకరిస్తే మరొక 20 నిముషములు మాట్లాడెదను.

మిస్టర్ స్పీకర్ : టైము చాలదు. అవసరములేదు.

*శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రభాష అయిన 'తెలుగు' అధికారభాషగా ఎట్లా వుండాలనేది ఒక ముఖ్యమయిన సమస్యగా వున్నది. ఇప్పుడు ఇంగ్లీషుభాష మన అధికార భాషగా వుండడమువల్ల అనేక యిబ్బందులకు మనము గురికావలసి వస్తున్నది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి తీర్మానము తక్షణమే ఆ ఇంగ్లీషుస్థానాన్ని తెలుగుభాషలో భర్తీ చేయాలని కోరడములేదు. మన రాష్ట్రములో అన్ని శాఖలలో అధికారభాషగా తెలుగును క్రమేపి ప్రవేశపెట్టాలని తీర్మానము కోరు చున్నది. మొదటినుంచి మన ధ్యేయముకూడా ఇదే. భాషారాష్ట్రాలను సాధించు కున్నాము. ఒకే భాషను మాట్లాడేవారందరు ఒక రాష్ట్రములో వుండి, అధి కార భాషగా ఆ భాషను ప్రవేశపెట్టి అభ్యున్నతి సాధించుకోవాలనే కారణం తోనే మనము భాషారాష్ట్రాలను కోరినాము. స్వభాషలో ప్రజా పరిపాలన జరిగినప్పుడు ప్రజలు తమ కష్టనిష్ఠురములను ప్రభుత్వమునకు విన్నవించుకొన డానికి ప్రయోజనపడుతుంది. అందుచే భాషారాష్ట్రాలు ఏర్పడిన మరుసటి దినమునుంచి మనము రాష్ట్ర అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టాలని కోరుతూ వచ్చాము. కాని దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 2 సంవత్సర ములు అయినప్పటికి తెలుగుభాషను అధికారభాషగా చేయాలని చట్టము యింతవరకు లేదు. మద్రాసునుంచి ఆంధ్రను, ఆ రీతిగానే హైదరాబాద్‌నుండి తెలంగాణాను విడగొట్టుకొని ఆంధ్రప్రదేశ్ ఏర్పరుచుకున్నాము. ఈ దశలో భాష యొక్క ప్రాముఖ్యత పెరిగి, అధికారభాషగా ఇంగ్లీషు వుండుటవల్ల ప్రజలు అనేక యిబ్బందులకు గురికావలసివస్తున్నది. కోర్టు వ్యవహారాలలో

గాని, యితరత్రా ప్రభుత్వ శాఖలలో గాని తెలుగులో represent చేసుకొనడానికి అవకాశము లేకుండాపోయింది. ప్రజలు కూడ ప్రభుత్వము యొక్క దైనందిన కార్యకలాపాలలో పాల్గొనడానికి అవకాశము లేకుండా వుంది. ప్రజల ఈ దీర్ఘకాలికమైన కోరికను లెక్కించకుండా వెనుకంజ వేయడం న్యాయంకాదు. ఈ విషయంలో ప్రభుత్వానికి అనేక ఇబ్బందులుండడం వాస్తవమే. అందుచేత ప్రభుత్వం చాలా ఇబ్బందులకు గురికావలసివస్తుందని ప్రభుత్వ ప్రతినిధులు పదే పదే చెబుతున్నారు. ఉదాహరణకు Police action కు పూర్వము రాజభాషగా హైదరాబాద్ సంస్థానంలో ఉర్దూ వుండేది. కాని పోలీసు చర్య తరువాత ఇంగ్లీషును ప్రవేశపెట్టారు. ఇప్పుడు medium of instruction English లోనే జరుగుతున్నది. అన్ని రంగాలలోను ఉర్దూభాష వుండేది. క్రమంగా ఇంగ్లీషులోనికి మార్చారు. అందువల్ల అంత యిబ్బంది ఏమీ కలుగలేదు. ఉర్దూయే పూర్తిగా మాతృభాషగా వున్నవారికి తెలుగు భాషవల్ల యిబ్బందులు కొంతవరకు ఉండవచ్చును. అటువంటప్పుడు వారికి కొన్ని ప్రత్యేక సౌకర్యములు కలిగించవలసిన బాధ్యత మనపై ఉన్నది. ఉర్దూ భాష మాట్లాడేవారు మన రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో వున్నారు. అందుచేత వారి మాతృభాష రక్షణకు మనము కొన్ని ప్రత్యేక సౌకర్యములు కల్పించవలసివుంటుంది. తెలుగును రాష్ట్ర భాషగా చేస్తూ వచ్చే శాసనసభలో చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందని ఆశిస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, ఈ తీర్మానము యొక్క ప్రాముఖ్యతనుగూర్చి ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదు. ఈనాడు వున్న పరిస్థితి సరైనదికాదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చుటకు నేను కొన్ని విషయాలను తెల్పదలచుకొన్నాను.

ఈ నాడు మద్రాసులో తమిళభాషను రాజభాషగా చేసుకొన్నారు. వారికి ఎటువంటి ఇబ్బంది కలగలేదు. బడ్జెటు స్పీచెస్, గెజిట్లు అన్నీ తమిళములోనే వస్తున్నవి. మనం బిల్లులను తెలుగులోనే తెస్తున్నాము. మీరు అధ్యక్షస్థానం వహించినతరువాత శాసనసభ వ్యవహారములను తెలుగులోనే జరిపించటానికి కృషిచేస్తున్నారు. అందుకు మేము మిమ్ములను అభినందిస్తున్నాము. ఏవో ఇబ్బందులున్నాయని చెప్పవచ్చు. ఇబ్బందులనేవి ఎప్పుడూ వుంటూనే వుంటాయి. పాత హైదరాబాదులో రామకృష్ణరావుగారి కాంగ్రెసు ప్రభుత్వం ఆనాడు ఉర్దు మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా వున్నప్పటికి, రాజభాషగా వున్నప్పటికి, ఎంతో పట్టుదలతో అన్నిటిని తెలుగులోనికి తీసుకువచ్చి ఆఫీసులలో వుండే బోర్డులపేర్లను కూడా తెలుగులో వ్రాయించినారు. ఉద్యోగులకు భాష

సరళంగా మృదువుగా రాకపోయినా, కొంతకృషి చేయాలనే ఉద్దేశంతో ఆవిధంగా శాసించి చేయించారు. ఈ సంగతి ఈ నాటి మన ముఖ్యమంత్రి గారికి జ్ఞాపకం చేస్తున్నాను. ఈనాడు ప్లానింగ్ కమిటీలలోను, బ్లాకు కమిటీల లోను ఇంగ్లీషు రానివారిసంఖ్య ఎక్కువగా వుంటున్నది. మీటింగుల నోటీసుల నుండి కార్యక్రమంఅంతా ఇంగ్లీషులో పంపితే వారు తెలుగులోనికి తర్జుమా చేయించుకోటానికి చాలా కష్టపడవలసి వస్తున్నది. టైపురైటర్లు లేవనే కారణం చెప్పవచ్చు టైపురైటర్లు లేకపోయినా చేతితో వ్రాసి పంపవచ్చు. తెలుగులో వ్రాయలేని ఆఫీసర్లు వున్నారని నేను అనుకోవటంలేదు. ముఖ్యంగా డిస్ట్రిక్టు లెవెల్‌లో తెలుగుభాషలోనే వ్యవహారం నడిపే శక్తిసామర్థ్యాలు గలవారే ఎక్కువగావున్నారు. కొంత ట్రైనింగ్ ఇస్తే ఈ సమస్య తేలిగ్గా పరి ష్కారమవుతుంది. వెనుకబడిన తెలంగాణాలో ఇంగ్లీషు రానివారు చాలా మంది వున్నారు. వారు ఏదైనా కాగితాన్ని తెలుగులో తర్జుమా చేయించు కోటానికి హైద్రాబాదుకురావటం జరుగుతోంది. అందుచేత దీనిగురించి తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. తెలుగును రాజభాష చేయాలనే ఆశయం మనకువుంది. ఆచరణలో కొన్ని steps అయినా తీసుకోవాలి. ఆంధ్రరాష్ట్రం సాధించి 5 సంవత్సరాలు అయినా ప్లాన్‌ప్రకారం వేసుకొన్న steps ఏమీలేవు. దీనిని పార్టీసమస్యగా చేయవద్దని కోరుతున్నాను. తెలుగుభాష ప్రాముఖ్యతను గుర్తించి రాధాకృష్ణ కమిటీవారు 1947 సంవత్సరములోనే యూనివర్శిటీలో మాతృభాషలో విద్య గరపాలని సూచించారు. కాని దురదృష్టవశాత్తు అది అమలు జరుగలేదు. Technical difficulties ఎప్పుడూ వుంటాయి. నీళ్ళలో దిగితేగాని ఈత ఏలా తెలియదో భాషను ప్రవేశపెడితేగాని దానిలోని కష్టాలు ఏమిటో వాటిని solve చేసుకోవటం ఎలాగో తెలుసుకోలేము. దీన్ని party issue గాచేసి మేము తెచ్చామనే ఉద్దేశంతో ఎదిరించి ఓడించవద్దని మనవి చేస్తున్నాను. ఇంగ్లీషులోపుట్టి ఇంగ్లీషులో పెరిగి I. A. S. చదివినవారికి గ్రామాలతో పరిచయంలేక వారి సాధక బాధకాలు తెలుసుకోలేకపోవచ్చును. వారు ప్రజలస్థితిని తెలుసుకోలేరు. ఏ సమస్యను తెచ్చినా ఏదో ఒకటి చెబుతూ వుంటారు.

ఉర్దూభాష గురించి శ్రీ కె. ఎల్ నరసింహారావుగారు చెప్పారు. ఈనాటికి కొన్ని forms ఉర్దూలో వున్నవి, ఆంధ్రప్రాంతంనుండి వచ్చినవారికి చాలా ఇబ్బందిగా వుంటున్నదని చెప్పారు. వాటిని ఇంగ్లీషులోనికి మార్చమని నేను చెప్పడంలేదుగాని గత హైదరాబాదు state లోనే ఆ ప్రభుత్వమే వాటిని ఉర్దూనుండి తెలుగులోనికి మార్చివుంటే ఈబాధ వుండేదికాదు. తాలూకా, జిల్లాలవరకు తెలుగును ప్రవేశపెట్టటానికి వారు ప్రయత్నించారు. వాటిని

అమలు జరపటం కష్టంకాదు. ఇంగ్లీషు రాని ఉద్యోగస్తులువుంటే వారికి తర్జుమా చేసి పంపవచ్చు. అందుచేత మన తెలుగును రాజభాషగా చేసి ఆచరణలోనికి తీసుకువస్తారని ఆశిస్తూ మంత్రిగారు ఈ తీర్మానమును తప్పక అంగీకరించాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, గడచినవారం బిల్లు రూపంగా వచ్చిన ఈ తీర్మానమును బాగుగా చర్చించాము. ఆ దినం సమాధానం చెబుతూ ఒక ఆఫీసరును appoint చేసి దీనిలో ఏ సాధక బాధకాలు వున్నవో తెలుసుకొని ప్రభుత్వం ఏమి చేయాలో ఆలోచిస్తుందని చెప్పాను. దానికి మిత్రులంతా అంగీకరించారు. వెంకటేశ్వర్లుగారు మద్రాసులో అంతా తమిళంలో జరుగుతోంది. ఇక్కడ తెలుగులో జరుపుకోడానికి ఉన్న కష్టం ఏమిటి అని ప్రశ్నించారు. అక్కడకూడా పూర్తిగా కాలేదు ఒక ఆఫీసరును appoint చేసి ఈ విషయాన్ని నిర్ణయించుకోవాలని తలచారు. ఈ తీర్మానమునకు ఎవరు భేదాభిప్రాయాలను తెల్పరు. ఏనాటికైనా మన రాజ్యాంగమును తెలుగులో నడుపుకోవలసినదే. ఆ విషయమును గోపాల కృష్ణయ్యగారు, వెంకటేశ్వర్లుగారు చెప్పవలసిన అవసరంలేదు. దానిని అందరము అంగీకరిస్తున్నాము. కాని అనేక విషయాలను ఆలోచించుకొని వ్యవహారాన్ని ముందుకు తీసికొనిపోవాలి. ఉద్యోగుల కష్టాలుఏమిటో, తెలుగు రానివారు ఎంతమంది వున్నారో, తెలుసుకోవాలి. హైద్రాబాదు ఉద్యోగులకు ఉర్దులో ఎక్కువ పరిచయమువుంది. కొన్ని చోట్ల ఉర్దుతప్ప తెలుగు రానివారుకూడా ఉన్నారు.

ఆల్ ఇండియా సర్వీసెస్‌లో ఉన్న ఆఫీసర్సులో రాష్ట్రేతరులు చాలామంది ఉండటంవల్ల, వారికి తెలుగుభాషలో కావలసినంత పరిచయంలేదు. తెలుగు రాని ఉద్యోగస్థులకు తెలుగుభాష నేర్చుకొనుటకు కొంతటైమ్ఇవ్వాలి. తెలుగు భాషరాదనిచెప్పి, వాళ్ళను ఉద్యోగంనుండి తీసివేయలేము. తెలుగురాని ఉద్యోగస్థులు ఒక్క కలెక్టర్సు, ఐ. ఎ. యస్. ఆఫీసర్సేకాదు, తహశీల్‌దార్స్ మొదలుకొని, పైవరకు తెలుగుభాషతెలియని ఉద్యోగస్థులు ఉన్నారు. సబ్-ఇన్‌స్పెక్టర్స్‌మొదలుకొని డి.యస్.పి.వరకు తెలుగు,ఇంగ్లీషు భాషలురానివారు ఉన్నారు. ముఖ్యంగా తెలుగుభాషరానివారు చాలామంది ఉన్నారు. "మీరు తెలుగుభాష ఇంతకాలంలో నేర్చుకోండి; లేకపోతే తర్వాత ఇబ్బందిపడతారు" అని వారికి మనం నెమ్మదిగా చెప్పవలసివుంది. తెలుగుభాష మన రాష్ట్రభాష. దానినిగురించి అభిప్రాయభేదం ఎక్కడాలేదు. కాని తెలుగుభాషను పరిపాలనాభాషగా ఎప్పుడు అమలుపర్చాలి, అందుకు ఉన్నటువంటికష్టాలను ఏవిధంగా తొలగించుకోవాలి అనేది మనం ఆలోచించుకోవాలి. ఈరోజున వెంటనే పరిపాలనలో తెలుగుభాషను ఇంట్రడ్యూస్‌చేస్తే, కొన్ని ప్రాక్టికల్ డిఫికల్టీస్

వస్తాయి. ఈరోజున తెలుగుభాష రానటువంటి తహశీల్‌దార్లున్నారు. తెలుగు భాష రానటువంటి సబ్‌ఇన్స్‌స్పెక్టర్స్ ఉన్నారు. మనం వారిని ఉద్యోగాలనుండి తీసివేయలేముకదా. లేదా ఒక్కరోజులో వారు తెలుగుభాషలో ప్రావీణ్యత సంపాదించుకొనునట్లు చేయలేము. ఏభాషఅయినా నేర్చుకొనుటకు కొంతకాలం పడుతుంది. కొందరికి నాలుగు తెలుగుముక్కలు వచ్చినంతమాత్రాన, వారికి తెలుగుభాష బాగావచ్చునని చెప్పటానికి వీలులేదు. మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారం తెలుగుభాష రానివారికి యీరాష్ట్రంలో స్థానంలేదు అని చెప్పటానికి వీలులేదు. "తెలుగుభాషలో పరిపాలన జరుపుటకు ఏమేమిఇబ్బందులు ఉన్నవి? ఆఇబ్బందులను ఎలా తొలగించుకోవాలి?" అనే విషయాలనుగురించి ఆలోచన చేయటానికి ఒకఉద్యోగస్థుని వేస్తామని నేను గడచినతూరి చెప్పాను. తెలుగు దేశంలో తెలుగుఉండాలని తీర్మానం పాస్‌చేయటంలో గొప్పతనం ఏమిఉన్నది? తెలుగుదేశంలో పరిపాలన తెలుగులో నడపాలనేదానిని ఎవరు కాదంటారు? "మేము చెబుతున్నాం, ప్రభుత్వం ఒప్పుకోవటంలేదు" అని కేవలం చెప్పుకోవటానికిమాత్రమే యీతీర్మానాన్ని గౌరవసభ్యులు వోటుకు ప్రెస్‌చేయదలచుకొంటే నాకు ఆక్షేపణలేదు. అసలు ప్రిన్సిపుల్‌లో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేనేలేదు. దాని ప్రొసీజర్‌గురించి మాత్రమే డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉన్నది. ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నవారికి ప్రాక్టికల్‌డిఫికల్టీస్ తెలుస్తాయ్. ఈ ప్రాక్టికల్ డిఫికల్టీస్ పరిపాలన నడిపేవారికి మాత్రమే అర్థమవుతాయి. అసలు యీ దినము యీతీర్మానముపై చర్చజరిపి ఉండ నవసరంలేదు. ఈతీర్మానము గడచినతూరి మనం చర్చించాముకాబట్టి, ఇవాళ తర్వాత తీర్మానంతీసుకొంటే బాగుండేది. మిత్రులు దీనిపై చర్చకావాలని కోరారు కాబట్టి, అధ్యక్షుల వారు అందుకు సంపూర్ణమైన అవకాశం ఇచ్చారు. ఈతీర్మానంయొక్క ప్రిన్సిపుల్‌తో ఎవరికి భేదాభిప్రాయంలేదు. కాన యీ తీర్మానాన్నిమాత్రం ప్రెస్ చేయవద్దు. ఎందుకంటే, ఇది రోజులలో, గంటలలో మారే కార్యక్రమం కాదు. వీలైనంతత్వరలో ఒక ఉద్యోగస్థుని ఎప్పాయింట్‌చేసి, రిపోర్టు తయారు చేయిస్తాము. తెలుగుభాషలో పరిపాలన జరుపుటకు ఉండే ఇబ్బందులను గౌరవసభ్యులకు కూడ చెబుతాము. గౌరవ సభ్యులు ఆలోచించి, ఆ ఇబ్బందులు తొలగించుటకు వీలైన మార్గాలను తెలియజేయుటకు అవకాశం కల్పిస్తాము. మనం కన్‌స్ట్రక్టివ్‌గా ఆలోచించి ముందుకు పోవాలి. అంతేగాని, తొందరగా యీ తీర్మానాన్ని ఓటుకు పెట్టవలసిందిగా ప్రెస్ చేసినట్లయితే, మనం దీనికి ప్రతికూలతను కల్పించుకొనే ప్రమాదం ఉందని చెబుతున్నాను. ఇప్పుడే తెలుగులో పరిపాలన జరపమంటే "హైదరాబాదులో ఇంతకాలం ఉన్న మాకు, ఇంతకాలం సర్వీసులో ఉన్న మాకు, యీ స్టేటులో

స్థానమే లేదా ?" అని కొందరు అడిగే పరిస్థితిని మనం తెచ్చిపెట్టుకోరాదు. తెలుగుభాష రానివారినికూడ నెమ్మదిగా మనతో తీసుకుపోదాము. "మీకు కొంత టైమ్ ఇస్తాము. మీరుకూడ తెలుగుభాష నేర్చుకోవలసి ఉంటుంది"అని సింపతటిక్‌గా చెప్పి, వాళ్ళను నెమ్మదిగా మనతోపాటు తీసుకుపోవాలి. కాబట్టి యీ ప్రిన్సిపుల్‌లో డిస్ఎగ్రిమెంట్ లేదు. కాని యీ తీర్మానాన్ని ఓటుకు ప్రెస్ చేయకండి. ప్రిన్సిపల్‌లో డిస్ఎగ్రిమెంట్ లేనప్పుడు, యీ తీర్మానాన్ని పాస్‌చేస్తే ఏమి ఇబ్బంది ఉన్నదని అడగవచ్చును. ఈ తీర్మానం పాస్ అవగానే, రేపటినుండే యీ తీర్మానంగురించి ఏమిచేశారని అడగటం మొదలు పెడతారు. మేము యీ తీర్మానంయొక్క ప్రిన్సిపుల్‌ను అంగీకరించాము. కాని యీ తీర్మానాన్ని ఓటుకు పెట్టమని ప్రెస్‌చేయకండి. వావిలాల గోపాలకృష్ణయ్య గారు తెలుగుభాషను ప్రేమించినంతగా, మిగిలినవారందరముకూడ ప్రేమిస్తున్నాము. అందరము తెలుగుభాష కావాలని కోరుతున్నాము. తెలుగులో కాకుండా, ఇతరభాషలో మాట్లాడాలనే కోరిక, ఆపేక్ష ఎవరికిలేదు. కాని ఇబ్బందులు కల్పించవద్దని కోరుతూ, యీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని, వారుకూడ తొందరగా పరిపాలన తెలుగుభాషలో నడచుటకు కావలసిన మార్గాలను అన్వేషించటంలో తోడ్పడవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, ఈ తీర్మానంపై జరిగిన చర్చలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు. వారు చాలా వివరాలు చెప్పారు. మన నాయక్‌గారు మాట్లాడుతూ "ఇది అప్పుడే ఎందుకు తీసుకు వస్తారని" అన్నారు. వారు మన అదృష్టవశాత్తు మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు. వారి దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు. వారు అదృష్టవశాత్తు మహారాష్ట్ర ప్రాంతంలో ఉన్నట్లయితే తప్పకుండా పరిపాలన తమభాషలో కావాలని కోరి ఉండేవారు. కాని వారు ఇక్కడ ఉన్నందువల్ల వారికి తెలుగుభాష సరిగా అర్థంకానందువల్ల "తెలుగు భాష పెడితే తాము ఇబ్బంది పడతామని" చెబుతున్నారు.

శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి-జనరల్) : వారు ఇక్కడ ఉండటం దురదృష్టము కాదు. అదృష్టమనే వారు అనుకొంటున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నా అభిప్రాయము అదికాదు. వారు మనతో ఉండటము మన అదృష్టమని చెప్పాను. వారు ఆ ఒక్కమాట మాత్రమే చెప్పారు. అంతేగాని వారుకూడ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించ లేదు. ఈ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే ఉద్దేశంతో నేను యీ తీర్మానాన్ని తీసుకురాలేదు. మన రాజ్యాంగం ప్రకారం, తెలుగులో పరిపాలన

జరుపుటకు ఒక చిక్కు ఉన్నది. దానికి సంబంధించిన చట్టము లేకపోతే చిక్కు వస్తుంది. దానికి సంబంధించిన చట్టం ఉంటే, ఆ చట్టం ప్రకారం స్టేట్ జెస్ వారీగా, తెలుగుభాషలో పరిపాలనా వ్యవహారం జరుపుకోవచ్చును. ఇప్పుడే పూర్తిగా తెలుగులో పరిపాలనా వ్యవహారం జరగాలనే అభిప్రాయం నాకు లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు తెలుగులో వెంటనే పారిపాలన జరపాలంటే, ప్రత్యక్షంగా ఎదుర్కొనే చిక్కులు కొన్ని ఉన్నవి. మద్రాసు ప్రభుత్వంకూడ తమ భాషలోనే, తమిళభాషలో పరిపాలన జరుగవలెనని ఒక బిల్లు పాస్ చేసింది. ఆ ప్రభుత్వంకూడ వెంటనే పూర్తిగా అమలు జరుపలేదు. శాసనసభలో మాతృభాషలో మాట్లాడుటకు ఇబ్బంది వస్తుందనే ఉద్దేశంతో ఆవిధంగా బిల్లు పాస్ చేసారు. ఉదాహరణకు ఇంతకుపూర్వం విద్యాశాఖామంత్రిగారిని "యూనివర్శిటీలలో తెలుగు భాషలో విద్యాబోధన జరుపుతారా" అని ప్రశ్నించగా "ఆవిధంగా తెలుగులో విద్యాబోధన జరపమని మన శాసనసభ చట్టం చేస్తే, ఆవిధంగా మేము వారిని అడగటానికి అవకాశం ఉంటుంది" అని వారు సమాధానం చెప్పారు. "యూనివర్శిటీకి సలహా చెప్పుటకు మాకు అధికారం ఉంది. కాని, తెలుగులో విద్యాబోధన జరపాలని మన శాసనసభ చట్టం చేస్తేనే, మేము వారికి తెలుగులో విద్యాబోధన జరపమని సలహా చెప్పటానికి వీలుంటుంది." అని విద్యాశాఖామంత్రిగారు చెప్పారు. కాబట్టి అదే పద్ధతి ప్రకారం, తెలుగులో పరిపాలన జరగాలంటే, అందుకు సంబంధించి మనం ఒక చట్టం చేయవలసి వుంటుంది. నేను నా తీర్మానంలో కూడ "ప్రభుత్వం అందుకు ఒక చట్టం చేయాలని" కోరాను, ఒకచట్టం చేసిన తర్వాత, గవర్నమెంట్ స్టేజెస్‌వారీగా, తన వీలునుబట్టి తెలుగుభాషలో పరిపాలనా వ్యవహారం జరపటానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. మద్రాసుప్రభుత్వంకూడ ఆదేవిధంగా చేసింది. మనప్రభుత్వంకూడ ఆవిధంగా చేస్తే బాగుంటుంది. నాకన్నా ఇతరులకు తెలుగు భాషమీదతక్కువ అభిమానం ఉన్నదని నేను అనుకోవటంలేదు. వాళ్లందరికి ఎంత అభిమానం ఉన్నదో, నాకూ అంత అభిమానము ఉన్నదనుకొంటున్నాను. నాకెంతైతే తెలుగుభాషమీద అభిమానం ఉన్నదో, అందరికి కూడ అంత ఉండాలని నేను కోరుతున్నాను. ఆనాడు శ్రీకృష్ణదేవరాయులు "దేశభాషలందు తెలుగులెస్స" అని అన్నారు. మనమంతా తెనుగుభాషను అభిమానిస్తున్నాము. కాబట్టి మనమంతా ఈనాడు అటువంటి తెలుగుభాషను లెస్సగా చూపించాలి. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ఆ రోజు ఎట్లా చెప్పారో, అంతకన్నా గొప్పభాషగా తెలుగు భాష ఉండాలని కోరుతూన్నాను. అటువంటి తెలుగుభాషలో ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలు జరుగవలసిఉన్నది. ఇందుకు ప్రభుత్వము తీసుకోవలసిన చర్యలు కొన్ని ఉన్నవి. "టైప్‌రైటర్స్‌కు ఇబ్బందిలేదు. టైప్ రైటర్స్‌ను ఎప్పుడు పడితే

అప్పుడు తీసుకురావటానికి (తయారుచేయటానికి) జనం సిద్ధంగా ఉన్నారు." అని యం. ఆర్. అప్పారావుగారు చెప్పారు. నేను కూడ ఇదివరకే ప్రభుత్వానికి చెప్పాను. ఎవరి తరఫుననో ఏజంట్‌గా మాట్లాడుతున్నానని అంటారనే భయంతో ప్రభుత్వం సరాసరిగా ఆర్డర్ ఇచ్చి టైప్ మెషిన్స్ తెప్పించండి అని చెప్పాను. ఇవాళ ఉన్నటువంటి టైప్‌రైటర్‌తో పరీక్షలకు వెళ్ళుటకు పర్మిషన్ ఇస్తే, అనేకమంది విద్యార్థులు ఆవిధంగా పరీక్షలకు వెళ్ళుటకు సిద్ధంగా ఉన్నారు. అందుకు ప్రభుత్వం ఆర్థికంగా కమిట్ కావలసిన అవసరం కూడ ఉండదు. ఇవాళ ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన టైప్ మెషిన్లు ఉన్నవి. ప్రభుత్వం ఆ మెషిన్లు తీసుకోవచ్చును. హోల్డా మిషన్ తయారవుతున్నది. యు. యస్. ఐ. యస్. ఎ. వాళ్ళు మిషిన్ తయారు చేస్తున్నారు. "తెలుగు కీ బోర్డు మాకు ఒకసారి చూపించండి, మేము ఒప్పుకొన్న తర్వాత మీరు చేయండి" అని ప్రభుత్వం చెప్పి, వారికి పర్మిషన్ ఇస్తే సరిపోతుంది. ఇదివరకు మనం వేసినటువంటి వేమూరి నారాయణమూర్తి కమిటీవారు ఇచ్చిన కీ బోర్డుతో తయారైన టైపురైటర్సు ఉన్నవి. పేర్రాజు గారు అనేవారు ఈ విషయంలో చాలా కృషి చేశారు. ఆ టైపురైటర్సుకు పర్మిషన్ ఇప్పించండి అని కోరుతున్నాను. ఈ టైపురైటర్సు తయారు చేయించుటకు ప్రభుత్వమే ప్రయత్నిస్తుందంటే, అందుకు నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే ఉద్దేశ్యంతో నేను యీ తీర్మానం తీసుకురాలేదు. ఒక పార్టీ విధానంగా "యీ తీర్మానాన్ని గెలిపించాం, లేదా, ప్రభుత్వం వోడించింది" అని దేశంలో చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతో ఇది తీసుకు రాలేదు. మేము గ్రామాలకు వెళ్ళినపుడు అక్కడి ప్రజలు "ఏమండీ తెలుగును పరిపాలనా భాషగా ఎందుకు చేయరు?" అని అడుగుతున్నారు.

ఈ వ్యవహారం ప్రభుత్వదృష్టిలో ఉన్నది కాబట్టి వారు ఈ విషయంలో ఒక ఖచ్చితమైన statement ఇవ్వడానికి అవకాశం వచ్చింది. తెనుగుభాషకు నూతన ఉత్సాహాన్ని కలిగించడానికి వీలుగా, మీరు స్పీకర్‌గా వచ్చినప్పటినుంచి చేస్తున్న కృషి చాలా ఉత్సాహకరంగానూ, సంతోషంగానూ ఉంది. తమరు చేస్తున్న కృషిలో అనేక పదాలు వస్తాయి. ఆ సందర్భంలో సంవిధానంలో వచ్చే పదాలను పెడితే, మళ్ళీ ప్రమాదంలో పడి అదీ అర్థంకాకుండా, ఇదీ అర్థంకాకుండా పోతుంది. అటువంటి అధ్వాన్నపు పరిభాషను తయారుచేయకుండా ఉండే పద్ధతితోటే నూతన పరిభాషను అన్వయం చేసుకోవాలి. నిత్య జీవితంలో వచ్చే పదాలనే మనం సమకూర్చుకోవాలి. ఈ విషయాన్ని గురించి క్రిందటిసారి మనవిచేశాను. ఇప్పుడూ మనవిచేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో మారుమూలల అత్యున్నతమైన, చాలా తియ్యని పదాలు ఎక్కడెక్క

డున్నాయో, వాటినన్నింటినీ సేకరించవలసిందని, తెనుగుభాషమీద అభిమానముగల సభ్యులందరినీ, అధికారులందరినీ మీ ద్వారా కోరుతున్నాను. వాటన్నిటినీ ఒక నిఘంటువుగా క్రోడీకరించుకొంటే, తెనుగుభాష సంపన్నమైనది అవుతుంది. అదేవిధంగా రాయలసీమలో కూడా చాలా పదాలున్నాయి.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర్-జనరల్): ఆ పని వారు చేయవచ్చు అది చేస్తే తరువాత చూద్దాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: నిజమైన తెలుగును ఏనాటికి తీసుకొనివస్తామో? ఇంగ్లీషు, ఉర్దూలు ఎంతోకాలంనుంచి ఉన్నాయి. భాషాదాస్యం, భావదాస్యాలతోటి మనం ఎంతో హతమైపోయాము. భాష అంతా కూడా అణగిపోతోంది. అలా అణగిపోకుండా పదాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని వెతికి తీసుకొనిరావాలి. ఇప్పుడు క్రొత్తగా వచ్చిన scientific పదాలకు, నావద్ద ఈ పదాలున్నాయని చెప్పే అభిప్రాయం నాకు లేదు. అంతర్జాతీయంగా ఏ పదాలను వాడుతున్నారో వాటిని, ఎమ్. ఆర్. అప్పారావుగారు చెప్పినట్లు, తీసుకొనిరావాలి. ఇదే మొట్టమొదటలో వివాదంవచ్చింది. తెలుగు అంకెలను మొదట వాడేవారు. తెలుగు సంస్కరణలో మొదట నాయకత్వం వహించిన శ్రీ వీరేశలింగం పంతులుగారు, వ్యవహారిక భాష తెలుగు ఉండవలసిందేనని, కాని అక్షరాలుమాత్రం ఇంగ్లీషు ఉన్నా ఫరవాలేదని చెప్పి, రోమన్ letters ను వారు తీసుకొనివచ్చిన విషయం మనకందరికీతెలుసు. అది ఆవేశంతోటీ, కోపంతోటీ చేసిందికాదు. అన్నిప్రాంతాలకూ సమన్వయం అయ్యేటట్లు, తెలుగులో అన్నీ absorb చేసుకొనే capacity ఉన్నదికనుక, దానిని తీసుకొని రావాలని చెప్పారు.

నేనుతెచ్చిన తీర్మానం విషయంలో, ముఖ్యమంత్రిగారు వెంటనే ఒక officer ను వేసి ఆలోచిస్తామన్నారు గనుక 1959 వ సంవత్సరంలోగా ఒక నిర్ణయానికి రాగలమనే విశ్వాసం నాకు ఉన్నది. ఇదిపార్టీ సమస్యకాదని మనవిచేశాను. పార్టీసమస్యగా దీనిని తీసుకొనివస్తే, దీనికి చాలా ప్రమాదస్థితి కూడా వస్తుందని నాకు తెలుసు. ప్రభుత్వం ఈవిషయంలో ఏకగ్రీవ అభిప్రాయంతో ఉన్నది. కానీ ఆచరణలో పెట్టడానికి రాజ్యాంగంలో ఉన్న clause అడ్డువస్తోందని చెప్పారు. అందువల్ల enabling Act ను తొందరగా తెచ్చి, తెలుగుభాషను అధికారభాష చేయడంతో stages ప్రకారంగా ఎట్లా నడపాలో ఆలోచించమని కోరుతున్నాను. ఆ విధంగా ఆలోచిస్తామని ముఖ్యమంత్రిగారు—చెబుతున్నారు గనుక, నేను ఈ తీర్మానాన్ని press చేయకుండా,

దానిని అమలుపరచడంలో అందరూ కలసి కృషిచేద్దామనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారి ఆదేశాన్ని స్వీకరిస్తున్నాను. ఈ విషయంలో శ్రద్ధతీసుకొని వ్యవహరిస్తున్నందులకు ప్రభుత్వానికి, మీకు తెలుగు భాషాభిమానుల తరపున ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. తమరుకూడా గ్లాజరిని "Z" వరకు పూర్తి చేయాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడిన పెద్దలందరికీ ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. హిందీకి ఉన్న స్థానంకన్నా తెలుగుకు ఎక్కువస్థానం లభించే అవకాశం ఉన్నదికనుక; వ్యవహారిక భాష, రాజ్యభాషగా, పరిపాలనా భాషగా నడవడానికి, తెలుగుభాషను సర్వాంగ సౌష్టవంగా తయారుచేయడానికి, ఈ ప్రభుత్వం పూనుకొని, మనం ఉన్న కాలంలోనే, మీ అధ్యక్షతక్రిందనున్న శాసనసభలో, సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా నున్నప్పుడు జరిగితే ఆ ఖ్యాతి మనందరికీ దక్కుతుంది. అందరూ సంతోషించవచ్చునని మనవిచేస్తూ తమకు ధన్యవాదాలు సమర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పిన సంగతులనుబట్టి, ప్రభుత్వంవారే అంతా చేయడానికి సిద్ధంగా వున్నారుగనుక, వేరే తీర్మానం అవసరంలేదనే భావంలోకి గోపాలకృష్ణయ్యగారు వచ్చి, తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొంటున్నారు. కాబట్టి దీనికి సభవారు అంగీకరిస్తారా ?

(The Resolution was by leave of the House withdrawn)

మిస్టర్ స్పీకర్ : శాసనసభ్యుల జీతాలు, దినభత్యములను గురించిన తీర్మానాలు సర్వశ్రీ రాజమల్లు, చిన్నప్పగార్లు లేరు గనుక తీసివేశాము.

Re : Regulation of Private Money lending.

**Sri L. Lakshmana Das* : Sir, I beg to move :

"This Assembly recommends to the Government to take steps immediately to control and regulate the system of private money lending by unlicenced people."

Mr. Speaker : Motion moved.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, వ్యక్తిగతంగా వడ్డీవ్యాపారంచేసేవారందరిని తగ్గించే విషయంలో తక్షణ చర్యలు తీసుకో వలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ శిఫార్సు చేసిన ఈ తీర్మానాన్ని నేను ప్రవేశ పెడుతూ, ఈ సందర్భంలోకొన్ని ప్రధాన విషయాలను తమతో మనవి చేస్తున్నాను. ప్రభుత్వంకూడా ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటూం దని, కొద్దిరోజులలోనే ఒక బిల్లు తీసుకొని వస్తోందని చెప్పినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దేశంలో మనం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సాగిస్తున్నా దేశాన్నిబట్టి పీడిస్తున్న ఈ వడ్డీ వ్యాపారాన్ని వెంటనే నిర్మూలించు కోలేపోతే, తీవ్రపరిస్థితులు వస్తాయనేది మనకు ఋజువౌతోంది. ఈనాడు వడ్డీ వ్యాపారస్తులను బందుచేస్తామని అంటూఉంటే, దేశంలోని ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకోడానికి ప్రభుత్వానికికూడా చాలినంత ధనం లేదుగనుక ఏమి చేస్తారని అప్పుడే కొందరు అడుగుతున్నారు. నిర్దాక్షిణ్యంగా వడ్డీవ్యాపారాన్ని బందుచేసినప్పుడు, వారికి ఉన్నధనంతప్పకుండా ప్రభుత్వానికి లేక ఇతరబ్యాంకుల లోకి రావడానికి అవకాశాలున్నాయి. ఈనాడు మన దేశంలో చాలా విప్ల వాత్మకమైన మార్పులను తీసుకొని వస్తున్నాము. జమీందారులను ఎత్తి వేశాము. మహారాజులను ఇండ్లకు పంపించాము. ఈనాడు ఈనాందార్లను కూడా పంపించివేశాము. పెద్ద భూస్వాములకుకూడా ఇంతకంటె హెచ్చు భూమి ఉండరాదనే నిర్ణయం ప్రభుత్వం చేస్తోంది. అందుచేత ఇదికూడా చాలా ముఖ్యమైనదే. భారతదేశం ముఖ్యంగా వ్యావసాయికదేశం. కాబట్టి ఆరంగంలో ఎంతశాతం వడ్డీ వ్యాపారస్తులకు పోతోందో పరిశీలించమని కోరుతున్నాను. దేశం మొత్తంమీద వ్యవసాయరంగంలో పండే పంటలో 50% వడ్డీరూపంలో వ్యక్తిగత వడ్డీదార్లకు పోతున్నట్లు మనకు స్పష్టంగా తెలుస్తోంది.

ఆంధ్రప్రాంతంలో 11 జిల్లాలకు సంబంధించిన వ్యవసాయదార్లకు సాలుకు రూ. 90 కోట్లు అప్పులరూపంలో కావలసి ఉంటుందని అంచనా వేశారు, మనప్రభుత్వంకాని, బ్యాంకులుకాని, సహకార సంస్థలద్వారాకాని, రైతులకు అప్పులరూపంగా 5% మాత్రమే యిస్తున్నట్లు ఋజువైనది. తక్కిన 95% వడ్డీ వ్యాపారస్తులు ఇస్తున్నారు. వారు ఏవిధంగావడ్డీవేసి, కష్టపడి పండించిన రైతాంగంయొక్క రక్తాన్ని త్రాగుతున్నదీ మనం ముఖ్యంగా గమ నించాలి. ఈ ఆర్థికవిధానాన్ని మనం మార్చకపోతే; ఎంత అభివృద్ధికరమైన కార్యక్రమాలను మనంచేస్తున్నా, ఎంత ముందుకుపోయినా; ఏమీ ప్రయో జనంఉండదు. ఉదాహరణకు ఈనాటి private bus owners యొక్క పరిస్థితి చూస్తే, ఎంతధనం వడ్డీరూపంగా యితరరాష్ట్రాలకు పోతోందో మనకి తెలు స్తుంది. వీరు 25% వడ్డీ చెల్లిస్తున్నారు. ఇతరదేశస్తులు, ఇతర ప్రాంతాలవారు

ఇక్కడకువచ్చి రూపాయికి రెండుఅణాలు, నాలుగణాలు వడ్డీపుచ్చుకొంటూ వ్యాపారం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారిపైన లైసెన్సులపద్ధతిపెట్టి, పన్ను వసూలుచేయడం లేదంటే, వారు విచ్చలవిడిగా దొంగవ్యాపారాన్ని సాగించడానికి అనుమతిస్తున్నదనేవిషయం మనకందరికీ తెలుసు.

అందుచేతనే మదరాసు రాష్ట్రంలో కూడ వ్యక్తిగతముగ వడ్డీవ్యాపారము చేసేవారికి లైసెన్సు పద్ధతి ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఒక్కసారే, వడ్డీ వ్యాపారస్థులు తమ ధనాన్ని యితరులకు వడ్డీకి యివ్వకూడదు, ఇతరులు ఎవరూ పుచ్చుకోకూడదని బందుచేసినట్లయితే యిబ్బందులు కలుగవచ్చు. అందుచేత క్రమబద్ధమైన వడ్డీకి యిచ్చేటట్లు ఏర్పాటుచేయడం మంచిది. దానివల్ల సామాన్య ప్రజానీకానికి మేలుకలగడమే గాక, ప్రభుత్వానికికూడ కొంత లాభం కలుగుతుంది. క్రమేణా వడ్డీవ్యాపారాన్ని బందుచేసినట్లయితే, ఈ ధనమంతా బ్యాంకులలోకి రాక తప్పదు. లేకపోయినట్లయితే, ప్రభుత్వం అప్పులుగా తీసుకొని, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చు. ఈ వడ్డీ వ్యాపారాన్ని విచ్చలవిడిగా, మనం యిలాగే సాగనిచ్చేటట్లయితే దేశంలో దారిద్ర్యం ఏర్పడుతుంది. ఈ ప్రణాళికలు, ఈ అభివృద్ధి కార్యక్రమాలు నెరవేరలేవు. ఈ రోజున ప్రభుత్వ లెక్కలప్రకారం చూచినట్లయితే, రైతాంగం 200 కోట్ల రూపాయలు అప్పు చెల్లించవలసిఉన్నది. ఆ రెండువందల కోట్లలో 180 కోట్లు ప్రయివేటు వ్యాపారస్థులు దగ్గర తీసుకున్నదే! అంటే రైతులు తాము పండించే పంటలో, నూటికి 50 వంతులు ఈ వడ్డీలకు చెల్లించవలసి వస్తున్నది. దేశం అభివృద్ధి చెందాలంటే కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి వస్తుంది. శ్రీ వెంకట్రావుగారు ఈ మధ్యన ఒక ఆర్డినెన్సు తీసుకునివచ్చారు. "20 ఎకరాలు మీద, భూమి ఉన్నవారందరూ తమ లెక్కలను ప్రభుత్వానికి సమర్పించుకోవాలి" అని అన్నారు. అలాగే యింకో ఆర్డినెన్సును జారీచేయండి. ఇన్నివేల రూపాయలకంటె ఎక్కువ నిలవలు ఉన్నవాళ్ళు గాని, బంగారం ఉన్నవాళ్ళు గాని, తమ లెక్కలను ప్రభుత్వానికి అందజేయమని అడగండి. తప్పకుండ మూలలో దాచుకొన్నది అంతా బయటపడుతుంది,

శ్రీ కె. వెంకట్రావు: ఆ డబ్బు కనుపించదు.

శ్రీ యమ్. లక్ష్మణదాసు: తప్పకుండా కనిపిస్తుంది. కనుపించకుండా ఎక్కడికి పోతుంది? ధనాన్ని దాచుకోలేరు. ఆఖరుకు ఎక్కడో పాతిపెట్టవలసవస్తుంది లేకపోతే సముద్రంలోపారవేయవలసివస్తుంది. ప్రభుత్వదృష్టినుండి ధనవంతులు తప్పించుకోలేరు. ఆ ధనాన్ని కేవలం సీజ్ చేయాలనే ఉద్దేశ్యంతోగాని, **confiscate** చేయాలనే ఉద్దేశ్యంతో గాని చేయడంకాదు. దానిని సరియైన

పద్ధతులలో ప్రభుత్వం అప్పుల మూలంగా తీసుకొని అభివృద్ధి కార్య క్రమాలకు వినియోగించవచ్చు, లేకపోతే ఆ ధనాన్ని బ్యాంకులలో పెట్టి బ్యాంకులద్వారా ప్రభుత్వం అప్పులు తీసుకోవచ్చు. అందుచేత అధ్యక్షా, ఈ వడ్డీవ్యాపారాన్ని యింకా ఇదేవిధముగా ప్రోత్సహించడంవల్ల, లేక దానిని అదుపులో ఉంచకుండా ఉండడంవల్ల షైలాకులు దేశంలో పెరిగిపోతున్నారు. దేశం సర్వనాశనం అయిపోయే పరిస్థితికి దారి తీస్తుంది. అందుచేత దీనిని అదుపులో పెట్టి, తద్వారా రైతాంగానికి మేలుచేయాలి అంతేగాక ఈ వడ్డీ వ్యాపారాన్ని అదుపులో పెట్టినట్లయితే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు వీలు ఉంటుంది. ఈ రోజున సామాన్యమైన కూలీలను, రిక్షాలాగేవాళ్ళను ప్రశ్నించండి. వాళ్లు సంపాదించే రెండురూపాయలలో ఒకరూపాయి వడ్డీక్రింద చెల్లిస్తున్నారు. ప్రభుత్వం కోపరేటివ్స్ద్వారా, యింకా యితర విధాల యిస్తున్న అప్పులు చాలకుండా ఉన్నవి. మన రైతాంగానికి 90 కోట్ల రూపాయలు అప్పు కావలసి వస్తుందని ప్రభుత్వ లెక్కలు చెబుతూంటే, అందులో కోపరేటివ్స్గాని, షెడ్యూల్డు బ్యాంకులు గాని, ప్రభుత్వంగాని అంతా కలుపుకొని 5% కంటే ఎక్కువ యివ్వలేకుండా ఉన్నాయి. అంటే మిగతా 95% ఇతరులదగ్గరనుంచే తెచ్చుకొంటున్నారని తేలిపోయినది అంటే వడ్డీవ్యాపారం ఎంత విచ్చల విడిగా సాగుతున్నదో తెలుస్తున్నది.

Mr Speaker : Some of the hon. Members want to speak. Please give them sometime, because this subject is going to be closed by 12.45 P.M.

శ్రీ యల్ లక్ష్మణదాస్ : అధ్యక్షా, ఒక్క అయిదు నిమిషాలు. నేను ముఖ్యంగా ప్రభుత్వానికి మనవిచేసేది...

Mr. Speaker : Nobody can stop this 'Vaddi Vyaparam.'

Sri L. Lakshmana Das : This is more important than any other legislation in the country. This is one of the most important legislations that we are going to bring and this alone is going to help the nation.

Some hon. Members : No.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అందుచేతనే కొంతమంది సభ్యులు 'No' అంటున్నారు. ఆ 'No' అనేవారు ఎవరో నాకు తెలుసు. కాని ప్రభుత్వం సక్రమమైన చర్యతీసుకొంటే No అనేవాళ్ళ 'voice' తప్పకుండా బయటకురాదు. ఈనాడు దయదాక్షిణ్యంలేకుండా తాతల తండ్రులనాటినుంచి వస్తున్నభూమిని,

తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకొన్నప్పుడు, మూలుగుతున్నధనాన్ని, బీద ప్రజలరక్తాన్ని పీడించుకొని త్రాగుతున్న వారిచేతులలో ఉన్నధనాన్ని తీసుకోవడానికి ప్రభుత్వం ఎన్నటికి జంకరాదు. ఆ ధనాన్ని ప్రజానీకానికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించేటట్లు చేయవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా! ఇటువంటిచట్టం ఒకటి, ఈతీర్మానం రాకముందే, ప్రభుత్వమే తీసుకొనిరావలసి యున్నది. కాని లక్ష్మణదాసుగారు యిటువంటితీర్మానం తీసుకొనివచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. ఊరికే తీర్మానం తీసుకొనివచ్చి ప్రతిపాదించడంతో వారు తృప్తిచెందక, ఈతీర్మానం, చట్టంగా రూపొందేవరకు కృషిచేస్తారనికూడ ఆశిస్తున్నాను.

మదరాసులో దివరకు ఎప్పుడో మారుటోరియం చట్టాన్ని తీసుకొనివచ్చారు. దానివల్ల అంతవరకు ఉన్నఅప్పులను అన్నిటిని స్కేలు డవున్‌చేయడం జరిగింది, అప్పటికే చాలమందిరైతులు అప్పులబాధచేత కృంగి కృశించిపోవడం జరిగినది. ఎవరో కొద్దిమందే ఆచట్టంవల్ల లాభంపొందారు. ఆచట్టంలో ఎనిమిదిఅణాల నాలుగుపైసలు, వడ్డీతీసుకోవాలని సూచించబడింది. కాని ఆవడ్డీ రేటును, దేశంలో ఎక్కడ అమలు జరపడంలేదు. ఒకరూపాయనుంచి రెండు, మూడు వరకు వడ్డీతీసుకోవడం జరుగుతోంది. ఇక సిటీలలో సంగతి వేరే చెప్పనక్కర లేదు. హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో రూపాయకు రెండణాలు, నాలుగు అణాలుచొప్పున తీసుకొంటున్నారు. ఒకటవతేదీ సాయంత్రం ఆఫీసు దగ్గరకువెళ్ళి వసూలుచేయడం మనకళ్ళారా చూస్తున్నాము. వెంకట్రావుగారి లాంటి వారికి బహుశ ఈ యిబ్బంది ఉండకపోవచ్చు.

శ్రీ కె. వెంకటరావు : ఇంటిదగ్గరవరకు వెళ్ళకుండానే ఆఫీసులలోనే వసూళ్ళు చేయడం జరుగుతోందని అంటున్నాను.

శ్రీ వి విశ్వేశ్వరరావు : ఆఫీసులలోనే వసూలు చేస్తున్నట్లు మంత్రిగారు కూడ ఒప్పుకొంటున్నారు. ఈనాడు ఈ వడ్డీవ్యాపారం విపరీతంగా సాగుతోంది. ఈదోపిడి యిట్లాగే సాగకుండా ఒక చట్టం చేయవలసిన అవసరం ఉన్నది. ఈ రోజున అధికపంటలు పండించాలన్న అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచాలన్న పెట్టుబడులు కావాలి. రైతులకు తక్కువ వడ్డీతో అప్పులు యివ్వకపోయినట్లయితే అధికాహారోత్పత్తి సాగదు. ఈరోజున ఈ వడ్డీ వ్యాపారస్థులు అనేక రూపాలలో ప్రజల రక్తాన్ని పీలుస్తున్నారు. దేశంలో ఈనాడు ప్లానింగ్‌సరిగా అమలుకావడం లేదంటే రైతుల సౌకర్యాలను సరిగా చూడకపోవడమే అందుకు కారణం,

బొంబాయి రాష్ట్రంలో సాగుచేసుకోనివారెవరికి భూమి ఇవ్వకూడదనే చట్టం ఉన్నది. వడ్డీ వ్యాపారస్థులు వడ్డీని విపరీతంగా పెంచి కాలక్రమేణా రైతులనుంచి భూములను కూడా వారే తీసుకున్న ఘటనలు అనేకం లేకపోలేదు. **Banking Enquiry Committee** వారి రిపోర్టు లోను **Rural Survey Committee** వారి రిపోర్టులోను భారత దేశంలో ప్రతి సంవత్సరం వెయ్యిరూపాయలు చొప్పున వడ్డీ పెరుగుతున్నదని చెప్పినారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ వడ్డీ రేటు ప్రకారం వెయ్యి కోట్లరూపాయిల వడ్డీ ప్రతిసంవత్సరం పెరుగుతున్నట్లయితే, గ్రామాలలో రు 3 లు మొదలు రు 6-4-0 వరకు ఉన్న వడ్డీ రేట్లను లెక్కలోనికి తీసుకుంటే, ప్రతి సంవత్సరం ఎన్ని వేల రూపాయిల వడ్డీ పెరుగుతున్నట్లయినదో ఆలోచించండి. ఇదంతా మానవ జీవితంలోని ఆదాయంలో ఎక్కువ భాగాన్ని వడ్డీ కొరకే ఉపయోగించే పరిస్థితిని తెలియజేస్తున్నది. వడ్డీ వ్యాపారానికి లైసెన్సు పద్ధతి ప్రవేశపెట్టినట్లయితే కొంతవరకు దానిని కంట్రోలు చేయడానికి వీలుంటుంది. వడ్డీ రేటు అయినా అందుబాటులో లేకపోయినట్లయితే కనీస సౌకర్యమైనా రైతుకు చేసినట్లు కాదు. మనం భూమిపై సీలింగు పెట్టాలని ప్రయత్నిస్తున్నాము; బిల్లు ప్రవేశపెట్టినాము; సెలక్టు కమిటీ వేశాము; ఆ సెలక్టు కమిటీ సమావేశం తొందరలోనే కాబో తున్నదని, అధ్యక్షులు తెలియజేశారు. ఏదృష్టితో చూచినా వడ్డీ వ్యాపారాన్ని కంట్రోలుచేసి వడ్డీ రేటును పరిమితంచేసే చట్టంఅవసరమని తోస్తున్నది. ఈరకమైన తీర్మానాన్ని లక్ష్మణదాసుగారు తీసుకువచ్చినందుకు అభినందిస్తున్నాను. అయితే తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో సంతృప్తి చెంది ఊరుకొనక, ఆయన గడపదాటి ముందుకువచ్చి, తీర్మానాన్ని ఉపసంహరించుకొనకుండా చట్టమయ్యే టట్లు కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): అధ్యక్షా. గౌరవ సభ్యులు ఈ తీర్మానాన్ని తీసుకువచ్చినందుకు తప్పనిసరిగా అభినందించవలసి యున్నది. దేశంలో వడ్డీవ్యాపారం గురించి చాలా అసంతృప్తి పెరిగి ఉన్నది. రైతులందరు ఎక్కువ వడ్డీలిచ్చుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. సభ్యులు చెప్పినట్లు, ఆంధ్రప్రాంతంలోనే ఇంతవరకు 200 కోట్ల రూపాయలవరకు వ్యవసాయ ఋణాలు ఉన్నాయి; ఇంకా 90 కోట్ల రూపాయలు కావలసి ఉన్నది. అంటే ఒక్క ఆంధ్రప్రాంతంలోనే వ్యవసాయ ఋణాలరూపేణా 300 కోట్లరూపాయలవరకు కావలసి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద 450 కోట్ల రూపాయలు కావలసి వస్తున్నది. చట్టాలు ఎన్ని ఉన్నా హైదరాబాదులోనే ఉన్నాయి కాని గ్రామాలలో లేవు. రు 0-8-0 వడ్డీరేటు అని ఉన్నప్పటికి, రు. 1-0-0, రు. 1-8-0 వరకు చెల్లించవలసి వస్తున్నది. దానిని

regulate చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రయివేటు వడ్డీవ్యాపారాన్ని నిషేధిస్తే ఆ డబ్బును పెట్టెలలో దాచుకొంటారు అని చాలామంది చెబుతారు. మద్రాసులో రాజగోపాలాచారిగారు వడ్డీవ్యాపారాన్ని regulate చేయడానికి రైతులు ఇవ్వవలసిన అప్పులు తగ్గించడానికి ప్రయత్నం చేసినపుడు ఇలాంటి వాదాన్నే వినిపించారు. కాని ఆ విధంగా జరుగలేదు. అయితే ఆ చట్టాలవల్ల కూడా పూర్తి ప్రయోజనం కలుగలేదు. ప్రత్యేకంగా వ్యక్తులు ఋణాలు ఇచ్చే పద్ధతిని అట్లాగే ఉంచినందువల్ల అప్పులను scale down చేసినపుడు కొంత relief కలిగినా రైతులకుపూర్తిసౌకర్యంకలుగలేదు. నా ఉద్దేశం ప్రయివేట్ వడ్డీవ్యాపారాన్ని regulate చేయడమే కాకుండా పూర్తిగా నిషేధిస్తేనే మంచిది. ప్రభుత్వము ద్వారాను, బ్యాంకుల ద్వారాను. సహకారసంస్థల ద్వారాను, అప్పులు దొరికే సౌకర్యాలు కలుగజేస్తే బాగుంటుంది. తరువాత విషయం, bond పత్రాలను రిజిష్టరు చేస్తే మంచిది. సాధారణంగా రైతులు కాని, వ్యవసాయ కూలీలు కాని, bonds వ్రాసి అప్పులుతీసుకున్న తరువాత డబ్బు చెల్లించినప్పుడు చెల్లు పెట్టడం అంటూ జరుగకుండా ఉన్నది. 10% కేసులు ఇటువంటివి ఉంటున్నాయి. బాండు వ్రాసే సమయంలో కాని, చెల్లు వేసే సమయంలో కాని ఏదోవిధమైన రిజిష్ట్రేషన్ ఉంచేనే తప్ప చాలా దౌర్జన్యాలు జరుగుతున్నాయి. చాలా అక్రమమైన వసూళ్ళు జరుగుతున్నాయి. ప్రయివేటు వడ్డీ వ్యాపారాన్ని regulate చేస్తూ బిల్లు తీసుకురావాలని కోరుతున్నాను.

Half Hour Discussion on Government Press,

*శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు): అధ్యక్షా, గవర్నమెంటు ప్రెస్సును గురించి లోగడ రెండుమూడుసార్లు అడగడం జరిగింది. గత సమావేశంలో ఈసారి అర్ధగంట చర్చకు అవకాశం ఇస్తామని అన్నారు. ఆ విధంగా అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారిని అభినందిస్తున్నాను. గవర్నమెంటు ప్రెస్సులోనికి నేను ఒకటి రెండుసార్లు వెళ్ళాను. కొన్ని విషయాలు తెలుసుకున్నాను. అక్కడఉండే లోపాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లయితే లోపాలను సవరిస్తారనే అభిప్రాయంతో ఈ సూచనలను చేస్తున్నాను. గౌరవనీయులైన కార్మిక మంత్రిగారు ఇక్కడనే ఉన్నారు. నేను చెప్పే విషయాలను దృష్టిలోనికి తీసికొని అక్కడ ఉండే కార్మికులకు తగిన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను. గవర్నమెంటు ప్రెస్సులో వెయ్యిమందికి తక్కువ లేకుండా కార్మికులున్నారు. 50 మంది కార్మికులున్న ఫాక్టరీలలోకూడ కాంటీనులు ఉంటుండగా 1000 మంది వరకు కార్మికులున్న గవర్నమెంటు ప్రెస్సులో ఏరకమైన కాన్టీను లేకపోవడం లోపంగా ఉన్నది. నేను రెండు

మూడు గంటలకాలం అక్కడ ఉన్న సందర్భంలో కాఫీ కాని, టీకాని తీసుకోవాలని విచారిస్తే ఎక్కడా అటువంటి అవకాశంలేదు. ప్రెస్సులోపలనే కాకుండా చుట్టుప్రక్కలకూడా అటువంటి అవకాశంలేదు. కాన్‌టీన్ ఏర్పాటు చేయించటానికి తక్షణమే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఉన్న staff లో కొంతమంది కర్నూలునుంచి వచ్చినవారు; కొంతమంది ఇక్కడవారు ఉన్నారు. వారు సెలవుపెట్టినప్పుడు రావలసిన జీతాలు చాలా ఆలస్యంగా రావడమే కాకుండా సెలవుకూడా శాంక్షను కాకుండా ఉన్నట్లు తెలుస్తున్నది. కార్మికులకు జబ్బుచేసి casual సెలవు పెట్టుకున్నప్పుడుకూడా మెడికల్ సర్టిఫికేటు కావాలని ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తున్నది. వీటిని పరిష్కరించాలని కోరుతున్నాను. Increments విషయమైకూడా పరిష్కరించనట్లు తెలుస్తున్నది. బోనసు విషయమైకూడా ఎలాంటి చర్యలు తీసుకున్నట్లులేదు. శాసనసభ సమావేశంలో ఉన్నపుడు కాని ఇతర పరిస్థితులలోకాని over time work చేసినపుడు over time allowance తక్షణమే ఇచ్చినట్లయితే పని చురుకుగా జరగడానికి వీలుంటుంది. overtime work కు ఇవ్వవలసినదికూడా ముట్టకుండా ఆలస్యం జరగడం బాగాలేదు. ఈ విషయమైకూడా తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. Machinery లోకాని ఇతరత్రా కాని work చేసే sections చాలా congested గా ఉన్నాయి. ఈ విషయమై తగిన ఏర్పాట్లు చేస్తేనేగాని పని బాగా జరగడానికి వీలుపడదని అనుకుంటున్నాను. అక్కడ అవసరమైన మరుగుదొడ్లుకాని urinals కాని కనపడడంలేదు. వీటిని ఏర్పాటుచేయడానికి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు ప్రెస్సులోని workers కే కాకుండా చాలామందికి టెక్నికల్‌గా అభివృద్ధి చెందాలనే అభిలాష ఉండటం సహజం. Printing Techonology schoolమన రాష్ట్రంలో నేలేదు. అట్టి స్కూలు నొకదానిని హైదరాబాదులో వెంటనే పెట్టాలని కోరుతున్నాను.

అనుభవము కలిగినవారియొక్క, సర్వీసువున్నవారియొక్క సర్వీసులను regularise చేయడములేదు. Promotions కూడసరిగా ఇవ్వడములేదు. ఈవిషయాన్ని పరిశీలించి పరిష్కరించాలి. అక్కడ technical knowledge వున్న అధికారులు ఒక్కరూ వున్నట్లు తోచదు. వారులేకపోవుటచే పనిఎక్కువగా జరుగుటలేదని తెలుస్తోంది. Technical people అవసరము. దానిని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను. అక్కడ ఆరుగురు Gazetted Assistants వున్నట్లు తెలుస్తోంది. వారువుండికూడ పని సమర్ధవంతముగా జరగడంలేదని మనవిచేస్తున్నాను. Visiters వెడితే అక్కడ సరియైన ఆదరణలేదు. నేను చూడడానికి ఒకసారి వెళ్ళాను. 3 గంటలసేపు బయటకూర్చున్నాను. ఎవ్వరు వచ్చి నన్ను పలుకరించలేదు. తరువాత ఒక Assistant Director లోపలికి పోవడానికి permission ఇచ్చారు. వారు అసలు office కు వస్తున్నారని అనుకోవడానికి అవకాశములేదు. Director ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెడతారో తెలియదు మద్రాసు గెజిటు సకాలానికి వస్తూవుంటే మనది చాల ఆలస్యముగా రావడము జరుగుతోంది. ఏదయినా ప్రకటన చేయవలసివస్తే ఆ ప్రకటన

యొక్క పనిపూర్తి అయినతరువాత gazette లో ప్రకటింపబడుతున్నది. ఈ విషయములో ప్రభుత్వము చర్యలు తీసుకోనాలి. Printing works విషయములో private ప్రెస్‌లకు ఎక్కువడబ్బు ఇవ్వవలసివస్తోంది. ప్రైవేటు ప్రెస్సులనుంచి టెండర్లను కోరడంలోకూడ సక్రమమైన పద్ధతిలేదు. ఒక page 3–8–0 వుంటే ఇప్పుడు ఇక్కడ 5–8–0 వుంది. High court appeals విషయంలో 1–4–0 అక్కడవుంటే ఇక్కడ 2–8–0 వుంది. ఈ తేడాలను ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి. 2, 3 మెషీనులు మాత్రమే పని చేస్తున్నాయి. 2, 3 లక్షలు ఖరీదుచేయు మెషినరీలు పనిచేయక మునుగుపడి వున్నవి. మన Capital అంతా ఇక్కడ lock up అయిపోయి వుంటున్నది. మద్రాసునుంచి మనకు రావలసిన machinery వచ్చిందో లేదో తెలియడంలేదు. కర్నూలునుంచి తీసుకొనివచ్చిన దానినయినా fit up చేసి పనిచేయించడంలేదు. జపానునుంచి machinery ని తెప్పించినట్లు తెలిసింది. అదిఎక్కడాపనిచేస్తున్నట్లు తోచదు. 1947లో ఓమండూరి రామస్వామిరెడ్డిగారు ప్రత్యేకముగా దీనికి ఒక special officers ను నియమించి ఈ press విషయంలో విచారణచేయించారు. ఆ special officer గారు Revenue Board సభ్యులే. వారి పేరు సుబ్రహ్మణ్యం గారు. ఆయననే ఇప్పుడుకూడ special officer గా వేసి reports ఇవ్వమనడం అవసరం. ఈ Press లో పనిచేయువారికి తగిన సౌకర్యములు కలుగచేయాలి. Gazetted officers list అక్టోబరులో రావలసినది ఇప్పుడు వచ్చింది. ఇంత ఆలస్యము జరుగుచున్నది. వీటన్నిటిని ఆలోచించి, తగిన చర్యలు తీసుకొంటారని మనవిచేస్తున్నాను. Public Accounts Committee దీనిలోని accounts సరిగాలేవని చెప్పడం కూడ జరిగింది. వెంటనే వీటన్నింటిని ప్రభుత్వం దృష్టిలోనికి తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

* శ్రీ యన్. సంజీవరెడ్డి : నేను చెప్పేది ఏమీలేదు. Delay జరుగుతోందని, మెషినరీలు సరిగా పనిచేయుటములేదని వారు కొన్ని సూచనలు యిచ్చారు ఏమైనా బాగుపరచడానికి వీలువుంటే ఈ సూచనలను విచారించి తగిన చర్యలు తీసుకొంటాము. వారు ఈ సమస్యలను బాగా study చేశారు. అది నేను అవును కాదని చెప్పడం భావ్యంకాదు. దానిని గురించి పరిశీలన చేస్తాము. Machinery ని ఇంకా బాగుపరచాలని అనుకుంటున్నాము. వారు చెప్పిన విషయాలన్నిటిని విచారించి అవసరమయితే special officer ను వేసి చర్యలు తీసుకొంటామని చెప్పుతున్నాను.

The House then adjourned till Nine of the clock on Saturday, the 20th December, 1958.